రిపోర్టర్లు కావలెను
కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో ముందుకు దూసుకుపోతున్న కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక నందు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో బ్యూరో ఇన్‌చార్జిలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల కేంద్రాలలో వార్తలను సేకరించుటకు మరియు ప్రకటనలను సేకరించుటకు రిపోర్టర్లు కావలెను. ఆసక్తి గల వారు క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు.
Cell: 9866584957

వాయిస్ కందనవోలు
VOICE KANDANAVOLU NATIONAL TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక



ANDHRA RRADESH : KURNOOL NANDYALA ,ANANTHAPURAM ,SATHYA SAI,YSR KADAPA ,ANNAMAYYA CHITTOOR, "TI.RUPATHI "GUNTUR "PALANADU "AMARAVATHI"KRISHNA "NTR DISTRICT "VISHAKAPATNAM "ASR MANYAM DISTRICT "ANAKAPALLI DISTRICT TELANGANA : MAHABOOB NAGAR, JOGULAMBA GADWALL DISTRICT,HYDERABAD RANGA REDDY DISTRICT

ప్రచురణ : కర్నూలు, తిరుపతి,గుంటూరు శనివారం 25-10-2025 సంపుటి : 07 సంచిక : 119 పేజీలు : 8 వెల : రూ 4-00

# కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం





## ప్రమాదం పై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం
## రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత





కందనవోలు కర్నూలు, కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం అని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు..శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న వ్యాస్ ఆడిటోరియం లో చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత, రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా హోం శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్స్ కు చెందిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్ నెంబర్ ఆఆ 01ఔ 9490 హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న సమయంలో తెల్లవారుజామున 3 గంటల నుండి 3.15 సమయంలో ప్రమాదానికి గురి అవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు... ప్రాథమిక సమాచారం మేరకు ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొని, 15 నుండి 20 మీటర్ల దూరం వరకు అలాగే తీసుకొని వెళ్లడం ద్వారా వచ్చిన స్పార్క్ వల్ల మంటలు చెలరేగి 19 మంది చనిపోవడం జరిగిందన్నారు.. అందులో 17 మంది పెద్దవాళ్లు 2 చిన్నపిల్లలు ఉన్నారని, వీరు చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం అన్నారు.. ప్రమాద ఘటన తెల్లవారుజామున 3 గంటల నుండి 3.15 గంటల మధ్యలో జరిగిన తర్వాత 3.21 గంటలకు స్థానిక సిఐకు సమాచారం వచ్చిన వెంటనే పోలీస్, అగ్నిమాపక శాఖ వారు వెంటనే ప్రమాద ఘటన స్థలం వద్దకు వచ్చి రెస్క్యూ ఆపరేషన్ మొదలుపెట్టారన్నారు.. ప్రమాదఘటన గురించి సమాచారం వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, డీజీపీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులకు సమాచారం చేరవేశారన్నారు...ఘటన గురించి ప్రజా ప్రతినిధులకు తెలిసిన వెంటనే ఉదయం 6.30 గంటలకు ఘటన స్థలం వద్దకు చేరుకొని రెస్క్యూ ఆపరేషన్ కి సహాయ సహకారాలు అందించారన్నారు.. బస్సులో మొత్తం 39 మంది పెద్దవాళ్లు, 4 చిన్నపిల్లలు, ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నారన్నారు.. ఈ గుర్తు తెలియని వ్యక్తులు ఆరంగర్ చౌరస్తా దగ్గర ఎక్కడం జరిగిందని, అందులో ఒక్కరు దిగిపోయారన్నారు.. ప్రమాదం జరిగిన సమయంలో ఎక్స్ట్రా ఉన్న డ్రైవర్ వెనుక భాగంలో ఉన్న ఎగ్జిట్ డోర్ ను పగలగొట్టడం ద్వారా ప్రయాణికులు వారికి వారే రెస్క్యూ ఆపరేషన్ చేసుకొని కొంతమంది ప్రయాణికులు బయటికి రావడం జరిగిందన్నారు.. 23 మంది పెద్దవాళ్లు, 2 పిల్లలు, 2 డ్రైవర్లు మొత్తం కలిపి 27 మంది ప్రయాణికులు ప్రమాదం నుండి తప్పించుకొని సురక్షితంగా బయటికి రావడం జరిగిందన్నారు... గాయాలైన వారికి ట్రీట్మెంట్ అందిస్తున్నారన్నారు... అదే విధంగా 17 మంది పెద్దవాళ్లు, 2 చిన్నపిల్లలు మొత్తం కలిపి 19 మంది చనిపోయారన్నారు.. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన వారు 6 మంది అని, వీరిలో బాపట్ల కి సంబంధించిన ధాత్రి, నెల్లూరు కి సంబంధించిన ఒక కుటుంబంలో రమేష్, అనుజ మరియు వారి పిల్లలు శశాంక్, మౌనత లు , కోనసీమ నుండి శ్రీనివాసరెడ్డి లు అన్నారు.. తెలంగాణ రాష్ట్రం నుండి 6 మంది, ఒకరు ఒడిస్సా, ఒకరు బీహార్, ఇద్దరు తమిళనాడు, ఇద్దరు కర్ణాటక రాష్ట్రాల నుండి, ఒకరి మృత దేహం ఇంకా గుర్తించలేదన్నారు... డ్రైవర్ లను అదుపులోకి తీసుకొని వారు చెప్పిన ప్రాథమిక సమాచారం మేరకు ఎంక్వైరీ చేయడం జరుగుతోందన్నారు.. అదే విధంగా ప్రమాద సమయంలో మరణించిన బైకర్ పేరు శివ శంకర్, 24 ఏళ్ళు, తాండ్రపాడు గ్రామం అన్నారు.. చనిపోయిన వారి మృతదేహాలను గుర్తించేందుకుగాను ఫోరెన్సిక్ కి సంబంధించి 16 టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు... అందులో కేవలం డిఎన్ఏ పరీక్షలు చేసేందుకు గాను 10 టీం లు ఉన్నాయన్నారు.. 4 టీమ్ లు ఫిజికల్, బ్లాస్ట్ అనాలసిస్ చేసేందుకు ఉన్నాయన్నారు..2 టీం లు కెమికల్ అనాలసిస్ కొరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ఇటువంటి ప్రమాద ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదానికి కారణమైన వారి మీద తప్పకుండా చర్యలు తీసుకుంటామని కేసులు ఫైల్ కూడా చేయడం జరిగిందన్నారు.. ప్రమాదానికి గల కారణాలను అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు.. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి ట్రాన్స్పోర్ట్, పోలీస్, రెవెన్యూ శాఖలతో కలిపి ఒక హైపవర్ కమిటీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.. అదే విధంగా హైవే లో బస్సు లు ఎంత వేగంతో వెళ్లాలి అనే ఎస్ ఓ పి కూడా తయారు చేస్తామన్నారు..బస్సు ప్రమాద ఘటన హృదయ విదారకం×రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిరవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఘటన హృదయ విదారకమని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన బస్ లకు అన్నిటిలోనూ ఆటోమేటిక్ గా ఫైర్ అలారం సిస్టం ఎనేబుల్ చేస్తున్నామని, తీసుకోవాల్సిన సేఫ్టీ మెజర్స్ అన్నీ తీసుకుంటున్నామన్నారు.. ప్రమాదానికి గురైన బస్సు 7 సంవత్సరాల బస్ కాబట్టి ఇందులో ఫైర్ అలారం సిస్టం లేదన్నారు.. హైవేల మీద ఈ విధంగా అగ్నికి సంబంధించి ఇది 3 వ ఇన్సిడెంట్ అన్నారు.. ఈ అంశం పై తెలంగాణ, కర్ణాటక రవాణా శాఖ మంత్రులతో నూతన గైడెన్స్ వేసుకుని వచ్చే విధంగా చర్చించడం జరిగిందని, (ఓనీఖీఊ) సెంట్రల్ వారితో కూడా మాట్లాడి ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.. బస్సులో వివిధ రకాల రాష్ట్రలకు సంబంధించిన వారు ప్రయాణం చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెంది మరణించిన 6 మంది ప్రయాణికులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా, క్షతగాత్రులకు 2 లక్షల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రకటించడం జరిగిందన్నారు.. అదే విధంగా కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల మంత్రులతో మాట్లాడ్డం జరిగిందని వారు కూడా మనం ఇచ్చే విధంగానే ఎక్స్గ్రేషియా ప్రకటిస్తున్నారన్నారు... తమిళనాడు, ఒరిస్సా, బీహార్ రాష్ట్రాలకు సంబంధించిన వారికి కూడా ఇదేవిధంగా ఎక్స్గ్రేషియా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.అంతకముందు కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు పరిశీలించారు..ప్రమాదం ఏ విధంగా జరిగిందని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు... అనంతరం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్య చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రులు వైద్యులను ఆదేశించారు.మంత్రుల వెంట డిజిపి హరీష్ కుమార్ గుప్తా, డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ బాబు, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# దుబాయ్ ఆర్థిక మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ.. పెట్టుబడులపై చర్చ



అమరావతి, అక్టోబరు 24 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (యూఏఈ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. దుబాయ్‌లో మూడో రోజు పర్యటనలో యూఏఈ ఆర్థిక వ్యవహారాలు, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. యూఏఈ ఆంధ్రప్రదేశ్‌ల మధ్య వాణిజ్య బంధం పెంచుకునే అంశంపై ఇరువురు నేతల మధ్య చర్చ జరిగింది.ప్రస్తుతం భారత్– యూఏఈ దేశాలు నాలెడ్జ్ ఎకానమీపై దృష్టి పెట్టే అంశంపై ఇరువురు నేతలు చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాలన, పౌరసేవలను మరింత మెరుగ్గా అందించే అంశం భేటీలో మాట్లాడారు. సాంకేతికంగా పౌరసేవలు, పాలనా అంశాల్లోని అత్యుత్తమ విధానాలను ఆర్టీజీఎస్ ద్వారా ఇచ్చిపుచ్చుకునే అంశంపై యూఏఈ ఆర్థిక శాఖ మంత్రి వివరించారు. స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలకు నిధులు ఇవ్వటం ద్వారా ఈ ప్రాంతాన్ని నాలెడ్జ్ ఎకానమీగా ప్రోత్సహించే అంశంలో దుబాయ్ సిలికాన్ ఓయాసియా తీసుకున్న చర్యలపైనా సమావేశంలో మాట్లాడారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్– దుబాయ్ సిలికాన్ ఒయాసియా మధ్య కొత్త భాగస్వామ్యాలను ఏర్పాటు చేసే అంశంపై అంగీకారం తెలిపారు. ఆహార భద్రత అంశంపై ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పనిచేసేందుకు, కొత్త అవకాశాలను అన్వేషించే అంశాన్ని ప్రస్తావించారు యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి. లాజిస్టిక్స్, రవాణా, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులు, నూతన భాగస్వామ్యాల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు, యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి చర్చించారు.అలాగే, యూఏఈ పర్యటనలో చివరిరోజు గల్ఫ్ దేశాల్లోని తెలుగు ప్రజలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ(శుక్రవారం) సమావేశం అయ్యారు. అలాగే, దుబాయ్‌లోని లీ మెరిడియన్ హోటల్‌లో తెలుగు డయాస్పోరా సమావేశం జరిగింది. ఏపీ ఎన్నార్టీ సమన్వయంతో గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగు వారితో మాట్లాడారు ముఖ్యమంత్రి. తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున యూఏఈలోని తెలుగు ప్రజలు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. కువైట్, సౌదీ అరేబియా, ఒమన్, ఖతార్, బహ్రెయిన్ దేశాల నుంచి కూడా కార్యక్రమానికి తెలుగు ప్రజలు హాజరయ్యారు.

# లాంతర్లు అవసరం లేదు, మొబైల్స్‌లో ఫ్లాష్‌లైట్లు ఉన్నాయి: ఆర్జేడీకి మోదీ చురకలు



బెగుసరాయ్: జంగిల్ రాజ్ నేతలకు తమ కుటుంబాల పట్లే శ్రద్ధని, బిహార్ యువత జీవితాలను నాశనం చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సారథ్యంలోని ఎన్డీయే బిహార్‌ను అభ్యుదయ పథంలోకి నడిపించిందని చెప్పారు. బిహార్‌లోని నమస్తీపూర్ జిల్లా కర్పూరీ గ్రామం నుంచి శుక్రవారం నాడు ఎన్నిక ప్రచారం ప్రారంభించిన ప్రధాని ఆ తర్వాత రెండో ర్యాలీగా బెగుసరాయ్ ర్యాలీలో పాల్గొన్నారు.ప్రధాని మోదీ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు లాంతర్ (ఆర్జేడీ ఎన్నికల గుర్తు) అవసరం లేదని, ఇప్పుడు వారి మొబైల్స్‌లో ఫ్లాష్‌లైట్లు ఉన్నాయని అన్నారు. బిహార్ యువత వలసలు వెళ్లడానికి ఆర్జేడీనే కారణమని విమర్శించారు. ఆర్జేడీ జంగిల్ రాజ్‌కు ఎన్డీయే స్వస్తి చెప్పి రాష్ట్రంలో సుపరిపాలన తెచ్చిందని అన్నారు. ఆర్జేడీ–కాంగ్రెస్ హయాంలో పెట్టుబడిదారులు రాష్ట్రం విడిచి పారిపోయారని, ఉద్యోగాల పేరుతో భూములు లాక్కున్న వాళ్లు యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు.ఆర్జేడీ అహంకారం వల్లే జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సారథ్యంలోని జేఎంఎం.. మహాఘట్ బంధన్‌కు స్వస్తి చెప్పిందని, తమ అభ్యర్థులు ఆరుగురిని ఉపసంహరించుకుందని మోదీ గుర్తుచేశారు. గత రెండు దశాబ్దాలుగా ఆర్జేడీ ఏ ఎన్నికల్లోనూ గెలవలేదని, అయినప్పటికీ అహంకారం తగ్గలేదని, జేఎంఎంను కూటమి నుంచి విసిరిపారేసిందని ఎద్దేవా చేశారు. బిహార్‌లో ఆర్జేడీతో 35 ఏళ్లుగా కాంగ్రెస్ అంటకాగుతోందన్నారు. వాళ్లు చివరకు వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీని సైతం స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుదారి పట్టించారని అన్నారు. 'వాళ్లు ముందు టికెట్లు అమ్ముకుంటారు. ఆ తర్వాత స్కామ్‌లు చేస్తారు' అని విమర్శలు గుప్పించారు. 243 మంది సభ్యుల బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ జరుగనుండగా.. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# జూబ్లీహిల్స్ ప్రచారంలో స్పీడ్ పెంచిన కాంగ్రెస్..




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ఆసక్తి కొనసాగుతోంది. నామినేషన్ల పర్వం ముగియటంతో పార్టీల ప్రచారాలు హోరెత్తుతున్నాయి. సిట్టింగ్ సీటు దక్కించుకోవాలని బీఆర్ఎస్, జూబ్లీహిల్స్‌లో గెలవాలని అధికార పార్టీ, సత్తా చాటాలని బీజేపీ తమ వ్యూహాలు రచిస్తున్నాయి. డివిజన్లలో క్షేత్రస్థాయిలో క్యాంపెయినింగ్ చేస్తూ.. అన్ని పార్టీలు ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. అయితే జూబ్లీహిల్స్ సీటు ఎలాగైనా దక్కించుకోవాలని ప్రచారంపై అధికార పార్టీ కాంగ్రెస్ స్పీడ్ పెంచినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో నుంచి జూబ్లీహిల్స్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేయాలని నాయకులకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ డివిజన్‌కు ఇద్దరు మంత్రుల చొప్పున 13 మంది మంత్రులకు ప్రచార బాధ్యత అప్పగించినట్లు తెలుస్తోంది. ప్రతి మంత్రికి సహాయకులుగా నలుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఆరుగురు కార్పొరేషన్ ఛైర్మన్లు ఉండనున్నారు. ప్రతి బూత్ బాధ్యతను జిల్లాస్థాయి నేతకు అప్పగించినట్లు టీపీసీసీ చీఫ్ పేర్కొన్నారు. ప్రతిరోజూ చేసిన ప్రచార కార్యక్రమాలను గాంధీ భవన్ వార్ రూమ్‌కు పంపాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు మొత్తం 150కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా, ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విస్తృతంగా ప్రచారాలు చేస్తున్నారు. ప్రత్యర్థుల మధ్య పోటాపోటీ ఉండటంతో ఎవరు గెలుస్తారనే ఉత్కంఠ రోజురోజుకి పెరుగుతోంది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు పోలింగ్.. 14న కౌంటింగ్ జరగనున్న విషయం తెలిసిందే.

కందనవోలు



## ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం నగదు బహుమతులు ,ఎం ఇ ఓ బాలయ్య



అక్టోబర్ 24, (కందనవోలు న్యూస్) కోసిగి మండలం :-ప్రభుత్వ పాఠశాలల ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి, ప్రోత్సహించడం కోసం ఎడ్యుకేషనల్ ఎపిఫని ఔఉా వారు నిర్వహిస్తున్న విద్యార్థులకు నగదు బహుమతుల నవంబరు 14వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి కె. బాలయ్య గురువారం విలేకరులతో తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి, మరియు 7 వ తరగతి విద్యార్థులు మాత్రమే అర్హులు, పరీక్ష విధానం ఆన్లైన్లో , తెలుగు ఆంగ్లం భాషలలో ఉంటుంది.రిజిస్ట్రేషన్ ఫీజు : ఉచితం (ఎటువంటి ఫీజు లేదు) రిజిస్ట్రేషన్ లింక్ : https://educationalepiphany.org/eemt2026/registrations2026.php,ప్రతిభ కనబరిచిన వారికి మండల స్థాయి, జిల్లాస్థాయి ,రాష్ట్రస్థాయి, ల్లో మూడు బహుమతులు ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు.

## ఘోర బస్సు ప్రమాదం – ప్రగాఢ సానుభూతి....


కందనవోలు నంద్యాల....మీడియాతో జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ మాట్లాడుతూ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరు ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్సు కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద బైక్ ను ఢీకొని మంటలు చెలరేగడంతో బస్సు దగ్ధమై, ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసింది. × ఇప్పటి వరకు అందిన నివేదికల ప్రకారం, సుమారు 21 మంది ప్రయాణికులు మృతి చెందినట్లు తెలుస్తోంది.× 22 మంది ప్రయాణికులు అత్యవసర ద్వారాన్ని పగులగొట్టి గాయాలతో బయటపడ్డారు.× గాయపడిన వారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.× బస్సు డ్రైవర్ మరియు క్లీనర్ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు నంద్యాల జిల్లా జనసేన పార్టీ తరుపున ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను.మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు,భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలని రవాణా శాఖ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్.



## అన్న క్యాంటీన్లను పకడ్బందీగా నిర్వహించాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

కందనవోలు కర్నూలునగరంలోని అన్న క్యాంటీన్లను పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. క్యాంటీన్‌లో భోజన నాణ్యత, పరిశుభ్రత, బరువు, తదితర అంశాలను సమీక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అన్న క్యాంటీన్లపై ఫిర్యాదులను రానియోద్దని, ప్రజలు సంతృప్తి చెందే విధంగా సేవలు అందించాలని సూచించారు. పర్యవేక్షక నోడల్ అధికారులు, నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ గాయత్రీ ఎస్టేట్ కూడలి వద్ద కుదింపునకు ప్రతిపాదనలు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. రహదారి విస్తరణ, ట్రాఫిక్ సౌకర్యం, భద్రతా అంశాలపై అధికారులు చర్చించారు. కుదింపు ప్రక్రియలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి, సంక్షేమం మా మంచి ఉమ్మడి ప్రభుత్వ లక్ష్యం.

**నంద్యాల జిల్లాలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సుడిగాలి పర్యటనలతో మినరల్ వాటర్ ప్లాంట్లు, సిమెంట్ రోడ్లు ప్రారంభోత్సవం, భూమి పూజలు.**




కందనవోలు కర్నూలురాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం మా ఉమ్మడి ప్రభుత్వ లక్ష్యమని, సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో ముందుకెలుతుందని, నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.శుక్రవారం నంద్యాల జిల్లాలోనీ నందికొట్కూరు, శ్రీశైలం, నంద్యాల, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సుడిగాలి పర్యటనలతో ఎంపీ నిధులతో చేపట్టిన మినరల్ వాటర్ ప్లాంట్లు, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. మరికొన్ని పనులకు భూమి పూజలు చేశారు. నందికొట్కూరు నియోజకవర్గం లోని పగిడ్యాల మండలం భాస్కా పురం గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, జూపాడుబంగ్లా మండలం రామ సముద్రం గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, మండల కేంద్రమైన పాములపాడు ఎస్. సి కాలనీలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలం శ్రీనగర్ గ్రామంలో రూ. 5లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, పాణ్యం నియోజకవర్గం కొండజూటూరు గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన ఆర్ ఓ ఫాంట్లను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అదేవిధంగా నంద్యాల ఎన్ జీ ఓ కాలనీలో ఏరో కిడ్స్ మాడల్ స్కూల్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. అలాగే పాణ్యం మండలం మద్దూరు గ్రామం లో రూ. 5లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, మండల కేంద్రం పాణ్యంలోని దొంగు రస్తా రూ. 9 లక్షలతో పూర్తి చేసిన సిమెంట్ రోడ్డు ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ తరిగోపుల నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎస్ టెలికామ్ సంస్థ సలహాకమిటీ సభ్యులు కురువ రమేష్. పాణ్యం శ్రీనివాస యాదవ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, పాములపాడు టీడీపీ నాయకులు గాండ్ల రవి. గాండ్ల సురేష్ .కే వెంకటేశ్వర్లు. టేకూరి సాయి. అన్వర్ భాష. పాములపాడు సర్పంచ్ భాగ్యమ్మ. రాజశేఖర్. కురువ ఎల్లయ్య. సాయికుమార్. మిట్టకందాల చింతల కుమార్, పాణ్యం మండలం మద్దూరు గణపం పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం...

**శారద విద్యాపీఠంలో నిర్వహణ. "ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్యసమితి కృషి" అంశంపై వ్యాసరచన,వక్తృత్వపు పోటీలు.**

**కశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో బహుమతి ప్రదానం.**

**ప్రపంచ శాంతి స్థాపనలో ఐక్యరాజ్యసమితి కృషి విశిష్టమైనది: డాక్టర్ రవి కృష్ణ.**

కందనవోలు నంద్యాల.. శుక్రవారం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శారదా విద్యాపీఠం పాఠశాలలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, పాఠశాల కమిటీ అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచాన్ని యుద్ధాల బారి నుండి తప్పించి, శాంతి స్థాపన కోసం ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించిందని, వివిధ విభాగాల ద్వారా ప్రపంచ ప్రజల సమగ్ర అభివృద్ధికి,ఆరోగ్య రక్షణకు,బాలల సంరక్షణకు,మానవ హక్కుల పరిరక్షణకు,దేశాల మధ్య సమన్వయం కోసం ఐక్యరాజ్యసమితి చేసిన కృషి విశిష్టమైనదన్నారు. ఈ సందర్భంగా "ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్యసమితి కృషి" అన్న అంశంపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వపు పోటీల విజేతలకు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు కశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట కృష్ణయ్య, పాఠశాల కమిటీ ప్రతినిధులు చెన్నకేశవులు, వసుంధర, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. విజేతల వివరాలు: వ్యాసరచన పోటీలో మీనాక్షి,చందు,జగదీష్ వరసగా ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించగా,గౌరీ, మహమ్మద్ స్పెషల్ జ్యూరీ బహుమతులు అందుకున్నారు.వక్తృత్వపు పోటీలో తరుణ్,శశాంక్,అష్రఫ్ వరుసగా ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించగా, స్పెషల్ జూరి బహుమతులు అఫాన్, మానస అందుకున్నారు.



## దేశాభివృదే బీజేపీ లక్ష్యం, బిజెపి రాష్ట్ర నాయకులు పురుషోత్తం రెడ్డి

అక్టోబర్ 24, (కందనవోలు న్యూస్) కోసిగి మండలం :- దేశాభివృద్ధి బిజెపి లక్ష్యం అని బిజెపి రాష్ట్ర నాయకులు పురుషోత్తం రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో ని శుక్రవారం రంగప్ప గట్టు సమీపంలో బీజేపీ పార్టీ కార్యాలయం ను ప్రారంభించి , నూతన మండల అధ్యక్షుడిగా జడ్లయ్య ఈరన్న ను ఎన్నుకున్నారు.అన్యాయం జరిగిన ప్రతి వ్యక్తికి తోడుంటామని పార్టీలకతీతంగా కృషిచేస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , ఆదోని డివిజన్ ఇన్చార్జ్ హైకోర్టు సీనియర్ అడ్వకేట్ పురుషోత్తం రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మోడీ నాయకత్వంలో మరియు కూటమిలో ప్రభుత్వంలో భాగంగా రాష్ట్ర అభివృద్ధి కి సైతం ఎన్నో వేల కోట్లు రూపాయల నిధులతో ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మంత్రాలయం నియోజకవర్గంతో పాటు ఆదోని డివిజన్లో దాదాపు 300కు పైగా బిజెపి పార్టీ జెండాలను ఎగురవేసిన ఘనత పురుషోత్తం రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీలకతీతంగా ఏ కష్టం వచ్చినా బిజెపి పార్టీ అండగా ఉంటుందన్నారు.మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో బిజెపి కార్యకర్తలని తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో ఎన్నికల్లో కూటమిలో భాగంగా బిజెపి, జనసేన నాయకులు పార్టీ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో టిడిపి పార్టీ గెలుపునకు కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ ,పెండేకల్లు రాముడు ,పెండేకల్లు. నరసన్న , వెంకట్ రెడ్డి మేరీ తమ్మారెడ్డి , దొర స్వామి , వీరేష్ ,.నాగరాజు , రమేష్ , దేవేంద్ర ,దాసప్ప , నరసింహ , తదితరులు పాల్గొన్నారు

## బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు**



కందనవోలు కర్నూలు బస్సు ప్రమాదంలో మరణించిన మరియు గాయపడిన వారి కుటుంబాలను, ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసిసి సభ్యులు ఎం సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. కర్నూలు సమీపంలోని చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన మరియు గాయపడిన క్షతగాత్రులను జిల్లా కాంగ్రెస్ నాయకుల బృందంతో బయలుదేరి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు పరామర్శించి ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, వారి కుటుంబాలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తుందని వోల్వ హై స్పీడ్ బస్సులలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టి ఆ బస్సులలో గల లోపాలు ఉంటే వారి పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు క్షేమంగా ప్రయాణిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అలాగే కర్నూలు కలెక్టర్ వెంటనే స్పందించి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిచాలని కోరుకుంటున్నామనీ, ఆసుపత్రి సూపరింటెండెంట్ తో మాట్లాడటం జరిగిందని వారు మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెప్పారని అవసరమైతే వారికి మెరుగైన వైద్యం కోసం ప్రవేటు హాస్పిటల్ కి అయినా తరలించి వారికి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పరామర్శించిన వారు ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సీ బజారన్న, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి భాష, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్



కందనవోలు గుంటూరు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శుక్రవారం తనిఖీ చేశారు. పీరియాడికల్ తనిఖీలలో భాగంగా ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, విపత్తులు అగ్నిమాపక శాఖ అధికారి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్

కందనవోలు గుంటూరు, జ్యూడిషల్ అకాడమి డైరెక్టర్ చింతలపూడి పురుషోత్తం కుమార్ ను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరి మండలం కాజా వద్ద ఉన్న ఏపీ జ్యూడీషియల్ అకాడమిలో శుక్రవారం డైరెక్టర్ ను కలిసి పుష్ప గుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, ఏంటీఎంసీ కమిషనర్ ఆలిం భాష పాల్గొన్నారు.



కందనవోలు



# బస్సు ప్రమాధములో ప్రమాదానికి గురై అయి చనిపోయినా వారి పట్ల తీవ్రదిగ్భ్రాంతి తెలిపిన



చనిపోయిన వారికి ఒక్కొక్కరు కోటి రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

చికిత్స పొందుతున్న ప్రయాణికులకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి

ఏఐసీసీ సభ్యులు కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు మరియు కర్నూలు జిల్లా ఇన్చార్జ్ జెంగిటి లక్ష్మీ నరసింహా యాదవ్




కందనవోలు కర్నూలుకర్నూలు జిల్లాలో తెల్లవారుఝాముని ఘోర బస్సు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరీ ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు కర్నూలు శివారులోని చిన్న టేకూరు సమీపంలో ఉల్లిందకొండ క్రాస్ వద్ద మంటల్లో దగ్ధమైంది ప్రమాదం ఉదయం 3:30 గంటల సమయంలో చోటు చేసుకుంది బస్సులో మొత్తం 43 మంది ప్రయాణికులు ఉన్నారు .ప్రాథమిక సమాచారం ప్రకారం, బస్సు ముందుగా వెళుతున్న ఒక స్కూటర్‌ని ఢీ కొట్టడంతో స్కూటర్ బస్సు మధ్యభాగంలో దూరటం వెనువెంటనే స్కూటర్ పెట్రోల్ ట్యాన్క్ నుండి పెట్రోల్ లీక్ అయి మంటలు చెలరేగాయి .బస్సు డీజిల్ ట్యాంక్‌కు మంటలు అంటుకోవడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది, ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని 20 మంది పై మాటే మరణాలు సంభవించాయి.మరియు కొందరు క్షతగాత్రులు అయ్యారు ఇప్పటి వరకు అందిన నివేదికల ప్రకారం, సుమారు 21 మంది ప్రయాణికులు మృతి చెందినట్లు తెలుస్తోంది .ఈ ప్రమాద ఘటనను నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ జెంగిటి లక్ష్మి నరసింహ యాదవ్ గారు ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకొని పరిశీలించడం జరిగింది. క్షతగాత్రుల బంధువులను కలసి వారికీ ధైర్యం చెప్పి,మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారుప్రమాదంలో ప్రభుత్వమూ యొక్క నిర్లక్ష్యం,అధికారుల అలసత్వము కనిపించాయి బస్సు తెలంగాణ నుండి బెంగుళూరుకి తీరుగుతూ కేంద్రపాలిత ప్రాంతం దయ్యు డామాన్ రిజిస్ట్రేషన్ ఉండటం. బస్సు వేగం 140 నిఎ స్పీడుతో వెళ్ళింది అని బాధితులు చెప్పడం, బస్సులలో తనిఖీలు చెప్పట్టడం లేదు అనేది, ఈ బస్సు పైన 23000 రూపాయల చలనాజరిమానా చెల్లించకుండా తిప్పుతున్నారు అంటేనే తెలుస్తుంది.జాతీయ రహదారి అధికారులదీ నిర్లక్ష్యం కనపడుతుంది.రోడ్డు వేడల్పు తక్కువగా ఉండటంతో, స్కూటర్ నడిపే వ్యక్తి ప్రక్కకు దిగటానికి అవకాశం లేకనే రోడ్డు మధ్యలోకి వచ్చి ప్రమాదం జరిగిందీ అని చెపుతున్నారు. జాతీయ రహదారి పై టోల్ టాక్స్ వసూల్ చేతున్నా కాంట్రాక్టర్ ను కూడా అరెస్ట్ చేయాలని,ఈ ప్రమాదానికి కారణం వారు కూడా కనుక వారి నుండి నష్ట పరిహారం వసూల్ చేయాలి అదేవిధంగా ప్రమాధములో చనిపోయినా బాధితుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పునా, క్షతగాత్రులకు 50 లక్షల చొప్పునా ఇవ్వాలని, ×కాంగ్రెస్ పార్టీతరుపునా డిమాండ్ చేస్తున్నా, తెలంగాణా రవాణా శాఖా మంత్రిగారిని పొన్నాం ప్రభాకర్ ,కర్ణాటక రవాణా శాఖా మంత్రిగారిని,ఫోన్లో మాట్లాడి ప్రమాధములో నంష్టపోయిన కుటుంబాలను పూర్తిగా ఆదుకోవాలని మాట్లాడటం జరిగింది.అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి ప్రశ్నించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోడుమూరు ఇంచార్జ్ అనంతరత్నం,డీసీసీ ఉపాధ్యక్షులు హెచ్ బాలస్వామి,డీసీసీ ప్రధాన కార్యదర్శి షేక్ రాజాక్ వళి, కేకేసి చేర్మెన్ వతాన్ అబీబీఖాన్,మైనారిటీ అధ్యక్షులు జాకీర్, ఓర్వకల్ మండల అధ్యక్షులు విశ్వేశ్వరరెడ్డి పాల్గొనునున్నారు

## బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

కందనవోలు జోగులాంబ గద్వాలకర్నూలు జిల్లాలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడ్డ తెలంగాణ ప్రాంతానికి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.శుక్రవారం ప్రమాద ఘటనా స్థలాన్ని జోగులాంబ గద్వాల జిల్లా అధికారులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బస్సు ప్రమాద ఘటనలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు మృతి చెందారని, పదిమంది గాయాలతో బయటపడ్డారన్నారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. మృతి చెందిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి రూ.5 లక్షలు, గాయపడ్డ వారికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారన్నారు. ఈ ప్రమాదం బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో జరిగిందని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు సుశిక్షకులైన డ్రైవర్లను నియమించుకునేలా, రవాణా శాఖ నియమ, నిబంధనలను కచ్చితంగా పాటించేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. మృతుల వివరాలు:1. జె. ఫిలోమిన్ బేబీ (64)2. కిషోర్ (64)3. ప్రశాంత్ (32)4. ఆర్గా బందోపధ్యాయ (23)5. యువన్ శంకర్ రాజా (22)6. మేఘనాథ్ (25)7. ధాత్రి (27)8. అమృత్ కుమార్ (18)9. చందన మంగ (23)10. అనూష (22)11. గిరి రావు (48)12. కేనుగు దీపక్ కుమార్ (24)13. జి. రమేష్ 14. జి అనూష 15. మనిత16. కేశనాథ్ 17. సంధ్యారాణి 18. కర్రీ శ్రీనివాస రెడ్డి 19. పంచాల శివశంకర్ (ద్విచక్ర వాహనదారుడు) 20. బస్సు ప్రమాద ఘటనలో మృతి చెందిన ఒకరి పేరు తెలియాల్సి ఉంది. మంత్రిగారితోపాటు తెలంగాణ జెన్కో సిఎండి హరీష్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య. ఆర్డీవో అలివేలు, ఉండవెల్లి ఎమ్మార్వో ప్రభాకర్, తదితరులున్నారు.



## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిస్తాం!.

యువతను కాపాడుదాం!!..

మాదక దవ్యాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెం.1972 కు ఫోన్ చేసి తెలపండి.

జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జిల్లా ఎస్ పి ఎస్ సతీష్ కుమార్--



కందనవోలు పుట్టపర్తి విద్యార్థినీ విద్యార్థులు మంచిని, చెడును తెలుసుకొని గంజాయి, మత్తు లాంటి డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా యువత ఉండాలని.. శ్రీ సత్య సాయి జిల్లాను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జిల్లా ఎస్ పి ఎస్ సతీష్ కుమార్ లు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందలి కాన్ఫరెన్స్ హాల్లో.... జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలు నివారణ పై జిల్లాస్థాయి ఈగల్ కమిటీ సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... యువత మంచి చెడులను గమనించి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. భావి భారత పౌరులుగా దేశభవిష్యత్తులో యువత కీలక పాత్ర పోషిస్తారు అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ప్రేరేపణలకు ప్రభావితం కాకూడదని అన్నారు. ఆరోగ్యానికి హానికరమైన గంజాయి, మత్తు లాంటి డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించాలన్నారు. జిల్లాలోని కళాశాలలు పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి విద్యా సంస్థలో మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని, ఇందుకు పోలీసు, ఎక్సైజ్, విద్యాశాఖ అధికారులు సమన్వయంగా కృషి చేయాలన్నారు. ప్రతి కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారులతో సమావేశం నిర్వహించి ఈగల్ క్లబ్బులు వెంటనే ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. ప్రతివారం ఈగల్ క్లబ్ ద్వారా విద్యార్థులకు, కళాశాల యువతకు వ్యాస వక్తృత్వ పోటీలు నిర్వహించాలని డీఈఓ, డిఐఓకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాలు నియంత్రించడానికి గత సంవత్సర కాలం నుండి గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, మాదకద్రవ్యాలు వినియోగం మరియు నియంత్రణ గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ మండల పట్టణ ప్రాంతాలలో మాదకద్రవ్యాలు వినియోగం, అమ్మకం, రవాణా తదితర విషయాలు మీకు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ మాట్లాడుతూ... యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, పెడదారిన పడి తమ కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోకూడదని అన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం, అమ్మకం, రవాణా తదితర విషయాలు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వం మాదక ద్రవ్యలపై ఈగల్ టాస్క్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, వీరు అనునిత్యం గమనిస్తూ ఉంటారని తెలిపారు. ప్రతి కళాశాల ప్రధాన ద్వారం వద్ద టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రదర్శించేలా అధికారులు కృషి చేయాలన్నారు. గంజాయి మత్తు లాంటి డ్రగ్స్ నివారణకు వారధి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, బైండోవర్ అయిన కేసులలో మరల వారు మత్తుపదార్థాల జోలికి వెళ్లకుండా ఇలాంటి కేసులలో పట్టుబడిన వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మత్తు పదార్థాల నివారణ, టోల్ ఫ్రీ నెంబర్ లకు సంబంధించిన ప్రచార పోస్టర్లను జిల్లా ఎస్పీతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, డిఎస్పీలు, డిఎంహెచ్ఓ, డీఈవో, డిఐఓ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.×




## పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్నాం - కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



కందనవోలు విజయవాడఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండలాల్లోని సామాజిక పశువుల చావిడులను (కమ్యూనిటీ క్యాటిల్ షెల్టర్) పరిశీలించారు. పాడి రైతుల అభివృద్ధి కోసం వీటిని సక్రమంగా నిర్వహించాలన్నారు. రైతులను నిర్వహణలో భాగస్వాములుగా చేసి పశువులకు మేత, దాణా వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు.జిల్లాలో ఏడుచోట్ల మెగా గోకులాల పేరిట నిర్మించిన షెల్టర్లను పశు వసతి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. రైతు ఆదాయం పెరగాలంటే పంటలతో పాటు పాడి కూడా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య గండ్రాయిలో కొత్త క్యాటిల్ షెల్టర్ ప్రతిపాదనలు పంపాలని కోరారు. సుబ్బాయి గూడెంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, పశువ్యర్థాలతో వర్మీ కంపోస్ట్ తయారీకి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, డ్వామా పీడీ రాము, ఎంపీడీవోలు, పశువర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ...నంద్యాలలో కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన....

కందనవోలు నంద్యాల...వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నాయకత్వంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేపడుతున్న కోటి సంతకాల సేకరణకు నంద్యాలలో విశేష స్పందన లభించింది. నేడు వైఎస్సార్సీపీ నాయకులు బొమ్మలసత్రంలో 21,22,28,29,30,31,32,33 వార్డులలో చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలతో మద్దతు తెలిపారు. ఈ మేరకు ఈ నెల 28వ తేదీ నంద్యాలలో చేపడుతున్న ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని వైసీపీ నేతలు కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణకు నంద్యాలలో విశేష స్పందన లభించిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం లో ప్రారంభించిన 5 మెడికల్ కాలేజీలు లేవని అసత్య ఆరోపణలు చేయడం ఎంతో హాస్యాస్పదం అన్నారు. ఐతే ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ రాష్ట్రంలో 60 పీజీ మెడికల్ సీట్లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారని, అందులో 19 పీజీ సీట్లు నంద్యాల మెడికల్ కళాశాలకు కేటాయించారని వెల్లడించడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న దుర్మార్గమైన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా,వైసిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, నంద్యాలజిల్లా వైసిపి సెక్రటరీ దేవ నగర్ బాషా,రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ శశికళ రెడ్డి, నంద్యాల అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాసులు, మరియు వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.నంద్యాల లీగల్ సెల్ అధ్యక్షుడు రామ సుబ్బయ్య, నంద్యాల వైఎస్ఆర్సిపి సెక్రెటరీ అశోక్ రెడ్డి,బషీర్ తదితరులు పాల్గొన్నారు .









# జిల్లాలో రహదారుల భద్రత, ప్రమాదాల నివారణకు... పటిష్టమైన చర్యలు చేపట్టాలి

జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలి
ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలి
రహదారి నిబంధనలపై సంపూర్ణ అవగాహనతోనే ప్రమాదాల నివారణ
శ్రీసత్య సాయి జిల్లాను ప్రమాదాల రహితంగా రూపొందించేందుకు కృషి చేయాలి
జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్Xజిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్





కందనవోలు పుట్టపర్తి, జిల్లాలో రహదారుల భద్రత మరియు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తో కలిసి జిల్లా స్థాయి రహదారి భద్రతా సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.×ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో జీరో మృతి కేసులు నమోదు కావడానికి అధికారులందరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ మాసాంతం వరకు జిల్లాలో 429 ప్రమాదాలు జరుగగా, 255 మంది మృతి చెందారని, 233 ప్రాణాంతక కేసులు, 196 ప్రాణాంతకం కానివి, 483 మంది గాయపడినట్లు అధికారులు నివేదించారన్నారు. జిల్లాలోని రహదారుల్లో బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు పూర్తి స్థాయిలో సూచిక బోర్డులు ఏర్పాటు చేసేలా కృషి చేయాలన్నారు. మలుపుల వద్ద జంగిల్ క్లియరెన్స్ లు ఎప్పటికప్పుడు చేయడం వల్ల కూడా ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని ఆ మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి బ్లింకర్లర్స్, ఫ్లాషెస్ ఏర్పాటు చేయాలి. జిల్లా నుంచి వెళ్లే ఎన్ హెచ్ రహదారులలోని అన్ని మీడియన్ ప్రాంతాలలో లైటింగ్ ఏర్పాట్లు పెంచాలన్నారు. అదే విధంగా ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డ్స్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పాలసముద్రం క్రాస్ వద్ద ట్రక్ లే బై ఉండి కూడా వాడడం లేదని దృష్టికి వచ్చిందని దాన్ని వాడుకులోకి తీసుకురావాలని సూచించారు. ఎన్ హెచ్ వారీగా ట్రక్ లే బై ఎన్ని ఉన్నాయి, అక్కడ సూచిక బోర్డులు ఉన్నాయా లేవా అన్న వివరాలను ఎన్హెచ్, సర్వే, రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంగా గుర్తించి తదుపరి సమావేశంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ లలో ప్రమాదాల నివారణకు పెద్ద పరిమాణంలో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. రంబుల్ స్ట్రిప్స్ తప్పనిసరిగా వేయాలన్నారు. పాఠశాల బస్సులకు రివర్స్ చేసేటప్పుడు రేర్ కెమెరా ఉండాలని నిబంధనలను చెబుతున్నాయని, ప్రతి పాఠశాల బస్సు కు రేర్ కెమెరా ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించి, ఈ మేరకు పాఠశాల యాజమాన్యం నుంచి సర్టిఫికెట్ పొందాలని డిటిసి మరియు డీఈఓ లను ఆదేశించారు. హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని అలా చేసిన వారికి జరిమానాలు విధించాలన్నారు. ఈ అంశంపై రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలని ఇందుకు సోషల్ మీడియాను కూడా ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సమర్థవతమైన సిబ్బంది ఉండేలా చూడాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. జిల్లాకు అవసరమైన స్పీడ్ గన్స్ అందజేయాలని ఉన్నతాధికారులకు లేఖ సిద్ధం చేయాలని జిల్లా రవాణా శాఖ అధికారికి సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణకు సైన్ బోర్డ్స్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో లైసెన్సు సస్పెండ్ చేయాల్సిన వాటిని డిటిసికి పంపాలని ఎస్డిపిఓ లను ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి కూడా కారణాలను విశ్లేషించి నివేదికలు రూపొందించాలన్నారు. అధిక వేగాన్ని నియంత్రించడానికి స్పీడ్ గన్ వినియోగిస్తే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుందన్నారు.సమావేశంలో డిటిసి, ఆర్ అండ్ బి ఎస్ఈ, ఎన్హెచ్ అధికారులు, ఆర్డీవోలు, డిఎస్పీలు, డిఎంహెచ్ఓ, డీఈవో, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు బస్సు దుర్ఘటన దురదృష్టకరం, బాధాకరం.డి సి సి ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్.

కడప .కందనుబోలు.కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు దగ్ధమై 20 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడం పట్ల డిసిసి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్ విచారం వ్యక్తం చేశారు.



క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని , వారికి అటు ప్రభుత్వము, ఇటు బస్సు యాజమాన్యం పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చనిపోయిన వారి ఆత్మలకు ప్రశాంతిని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు.

## కపిలేశ్వరస్వామి ఆలయంలో హోమం ప్రారంభం.

తిరుపతి అక్టోబర్ 24 కందనవోలు.తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం సుబ్రమణ్యస్వామి హోమం ప్రారంభమైంది. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు ఏకాంతంగా హోమం మహోత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. శుక్రవారం నుండి 26వ తేదీ వరకు మూడు రోజుల హోమం జరుగనుంది.ఇందులో భాగంగా యాగశాలలో శుక్రవారం ఉదయం పూజ, హోమం, లఘుపూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం హోమం, సహస్రనామార్చన, విశేష దీపారాధన నిర్వహించనున్నారు.కాగా ఈ నెల 27వ తేదీ శ్రీ దక్షిణ మూర్తి స్వామి వారి హోమం జరుగనుంది. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామివారి దివ్యకల్యాణ మహోత్సవం జరుగనుంది.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



## కౌన్సిల్ సమావేశాన్ని రౌడీయిజానికి వేదికగా మార్చిన కూటమి ప్రభుత్వం - ఎంపీ గురుమూర్తి ఆగ్రహం



తిరుపతి అక్టోబర్ 24 కందనవోలు తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా అధికార కూటమి పార్టీ వ్యక్తులు సెనెట్ హాల్లోకి ప్రవేశించి కార్పొరేటర్పై దాడి చేసిన ఘటనపై తిరుపతి ఎంపీ గురుమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ తిరుపతిని గ్రేటర్ తిరుపతిగా విస్తరించే అంశాన్ని ప్రధాన అజెండాగా పెట్టాలని కోరారు. ప్రజల సమస్యలపై చర్చించాల్సిన పవిత్ర వేదిక అయిన కౌన్సిల్ హాల్లో పట్టపగలు గుండాయిజాన్ని ప్రోత్సాహించడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఎంపీ మండిపడ్డారు.పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో భద్రత ఉండాల్సిన సమావేశ మందిరంలోనూ దాడులు జరగడం ప్రభుత్వం వైఫల్యమని స్పష్టం చేశారు. గతంలో డిప్యూటీ మేయర్ ఎన్నికల సమయంలో తమ కార్పొరేటర్లను అపహరించడానికి బయట దాడులకు పాల్పడితే, ఇప్పుడు ఏకంగా సెనెట్ హాలు లోపలే దాడి జరగడం కూటమి ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం తిరుపతిలో మద్యం ఏరులై పారుతున్న పరిస్థితుల్లో మత్తులో వ్యక్తులు సామాన్య ప్రజలపై దాడులు చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో తిరుగుతున్నాయని ఎంపీ గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. మంచి అజెండాపై చర్చ జరుగుతున్న సమయంలో దానిని అడ్డుకునేందుకే కుట్రపూరితంగా ఈ దాడి జరిపించిందని ఆయన ఆరోపించారు.కూటమి ప్రభుత్వం రౌడీయిజాన్ని ప్రోత్సాహస్తుందా అని ప్రశ్నించిన ఎంపీ, దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి అరాచక ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వైఎస్సార్సీపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

## చిత్తూరు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి, డీపీవో సిబ్బంది విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలి.

డీపీవో కు సంబంధించిన ఫైల్స్ పెండింగ్ లేకుండ సకాలంలో పూర్తి చెయ్యాలి.

జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా పోలీసు కార్యాలయాన్ని ఆకస్మిక చేసారు. ఈ సందర్భముగా ఎస్పీ డీపీవో సిబ్బంది విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పరిపాలన విభాగంలోని ఏ, బి, పి సెక్షన్లు, డిపో స్టోర్, మెసేజ్ సిస్టం రూమ్, సర్వీస్ బుక్ రూమ్, రికార్డు రూమ్, కోర్ట్ మానిటరింగ్ వింగ్, సైబర్ సెల్, ఐ.టి.కోర్ టీం, ాఃచీ ఆఫీస్ లను శుక్రవారం పరిశీలించారు. ఒక్కోక్క విభాగం యొక్క పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని రికార్డ్స్ ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేసారు.ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు మినిస్టీరియల్ స్టాఫ్ యొక్క విధుల గురించి ఎస్పీ గారు ఆరా తీశారు. డీపీవో సిబ్బంది వారి సెక్షన్లలో విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన సూచనలు చేశారు. ఆయా సెక్షన్ల సిబ్బంది పనితీరును సూపరిండెంట్ లు తరచుగా తనిఖీ చెయ్యాలని, అన్ని ఫైల్స్ పెండింగ్ లేకుండ సకాలంలో పూర్తి చెయ్యాలని, రికార్డ్స్ ను క్రమపద్దతిలో ఉంచుకోవాలని ఆదేశించారు.



ాఅఖీః, ఔఅఖీః, హ్యూమన్ రైట్స్, ఎస్సీ/ఎస్టీ, మహిళా కమిషన్ మరియు ఇతర కమిషన్ల నుండి వచ్చిన పిర్యాదులను స్వీకరించి రిప్లైలు నిర్ణీత సమయంలో పంపించాలని సూచించారు.సిబ్బంది వారివారి విధులలో అందరూ సమయపాలన పాటించాలన్నారు. విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహించినా, ఫైల్స్ త్వరగా పరిష్కరించకుండా పెండింగ్లో ఉంచినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ తో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు, కార్యాలయ ఏ.ఓ శ్రీమతి నాగభూషనమ్మ మరియు తదితరులు ఉన్నారు.

## ఈనెల 28వ తేది ప్రజా ఉద్యమం ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.పి నాగిరెడ్డి ...





కందనవోలు నంద్యాల...రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచిన పిలుపు మేరకు ఈ నెల 28వ తేదీ నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీని నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.పి నాగిరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ మేరకు నేడు స్థానిక కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నేతృత్వంలో నేడు ప్రజా ఉద్యమం పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.పి నాగిరెడ్డి మరియు వైసీపీ నేతలు మాట్లాడుతూ... ప్రధానంగా విద్య, వైద్యానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడిచారని , మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీని నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్ర బాబు నాయుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం కేవలం దాచుకో.. దోచుకో అనే ఆలోచన తప్ప ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం కొంతైనా లేదని విమర్శించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్య విద్యను పేద, మద్య తరగతి విద్యార్థులకు చేరువ చేసేందుకు రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కాలేజీలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తే... వాటిని అమలు కాకుండా అడ్డుకుంటూ పిపిపి విధానానికి తెరలేపడం దుర్మార్గమైన చర్యలని విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని తెలియజేసేందుకు కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు. కోటి సంతకాల సేకరణ లేఖలను . రాష్ట్ర గవర్నర్ కు వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అందజేసి మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచన వెనక్కి తీసుకోవాలని కోరడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సాయినాథ్ రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ శశికళ రెడ్డి, అంటే మేధావులు సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, అధికార ప్రతినిధిఅనిల్ అమృత రాజ్, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు కారు రవి కుమార్, నంద్యాల జిల్లా వైసీపీ సెక్రెటరీ దేవనగర్ భాష, నంద్యాల జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ నంద్యాల జిల్లా లీగల్ సెల్లుఅధ్యక్షుడు రామసుబ్బయ్య , జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టివి రమణ, జిల్లా వైసీపీ సెక్రెటరీ హరి, కౌన్సిలర్స్ కృష్ణమోహన్ మేస చంద్రశేఖర్ చంద్రశేఖర్ రెడ్డి కలాం భాష, చింపింగ్ బషీద్ కో ఆప్షన్ సభ్యులు సలముల్లా, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్, మునయ్య, సాయిరాం రెడ్డి జాకీర్ హుస్సేన్,తదితరులు రహమతుల్లా, ఎద్దు రవి, జిల్లా సెక్రెటరీ అశోక్ రెడ్డి,పార్ధుడు, పైలట్, కుమ్మరి రాముడు, శంకర్ నాయక్,సితార శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కల్తీమద్యం నివారణకు టెక్నాలజీ వినియోగంపై అవగాహన కల్పించిన వైకుంఠం శివప్రసాద్..

అక్టోబర్ 24 కందనవోలు న్యూస్:ఆలూరు పట్టణంలో టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన మద్యం యాప్ ద్వారా మద్యం కల్తీదా లేకా స్వచ్ఛతదా అనేది తెలుసుకోవచ్చని తెలిపారు మద్యం షాపుల వద్ద గవర్నమెంట్ యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా మద్యం బాటిల్ తయారీ తేదీ, విక్రయ స్థలం, ధర, క్వాలిటీ వంటి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ తెలిపారు. దీని ద్వారా కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టవచ్చని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బెల్లం జయరాం, కటారి కొండ శ్రీనివాసులు, గుల్యం ప్రకాష్, బెంగళూరు కిషోర్, సీనియర్ నాయకుడు తిమ్మప్ప, నరసప్ప, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కందనవోలు



## సంపాదకీయం

# వెల్‌కం బ్యాక్ ఇండియా.. మోదీ కొత్త వ్యూహం!

అమెరికా ఫస్ట్.. గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదాలతో అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన ట్రంప్.. తన 2.0 పాలనలో హామీల అమలుకు ప్రపంచ దేశాలతోపాటు ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం అమెరికా వెళ్లినవారిని ఇబ్బందులు పెడుతున్నారు. మొదట అక్రమంగా వెళ్లినవారిని గుర్తించి పంపించారు. ఇప్పుడు హెచ్?1బీ వీసాపై ఉంటున్నవారిపై అధిక ఫీజుల భారం మోపుతున్నారు. కొత్త హెచ్?1బీ వీసాల జారీపై ఆంక్షలు విధించారు. అమెరికా కంపెనీలు ఉద్యోగాల్లో అమెరికన్లకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని హుకూం జారీ చేశారు. యూనివర్సిటీల నిధుల్లో కోత విధించారు. వీటి ప్రభావం ఎక్కువగా భారత్, చైనాపై పడుతోంది. భారతీయ విద్యార్థులు, ఐటీ నిపుణులు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నత విద్యా వ్యవస్థపై ట్రంప్ పరిపాలన ఆంక్షలు విధించడం భారతీయ పరిశోధకులు, విద్యావేత్తలకు కొత్త అవకాశాలు తెలిపింది. ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం విదేశాల్లో స్థిరపడిన భారత మూలాల నిపుణులను దేశానికి తీసుకురావడానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తోంది. ఇది దేశీయ ఆవిష్కరణలను బలపరచడానికి ఒక వ్యూహాత్మక చర్యగా కనిపిస్తోంది. డొనాల్డ్ ట్రంప్ పరిపాలన 'కాంపాక్ట్ ఫర్ అకాడమిక్ ఎక్సెలెన్స్' అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇది యూనివర్సిటీలకు ఫెడరల్ నిధులను ఆధారాలుగా మారుస్తుంది. విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితులు, జాతి లేదా లింగ ఆధారిత చేరికలపై నిషేధాలు, ఫీజు ఆక్షేపణలు వంటి షరతులు విధించబడుతున్నాయి. హార్వర్డ్ వంటి ప్రముఖ సంస్థలకు బిలియన్ల డాలర్ల గ్రాంట్లు ఆపేశారు, ఇది విద్యా స్వాతంత్ర్యానికి ఆటంకం కలిగిస్తోందని విమర్శకులు అంటున్నారు. ఈ మార్పులు భారతీయ నిపుణులకు ఉద్యోగ అవకాశాలను తగ్గించాయి. దీంతో భారత్ వారిని తిరిగి తీసుకురావడానికి అనుకూల వాతావరణం ఏర్పడింది. ఈ కొత్త పథకం విదేశాల్లో విజయవంతమైన భారతీయ మూలాల 'స్టార్ ఫ్యాకల్టీ'ని లక్ష్యంగా చేసుకుంది. వారు దేశంలో నిర్దిష్ట కాలం పరిశోధన చేసి, ఐఐటీలు, డీఎస్‌టీ, డీబీటీ కింది ల్యాబ్‌లలో పూర్తి స్థిరపడేలా ప్రోత్సహిస్తుంది. ఈ ప్రణాళిక క్యాబినెట్ ఆమోదం పొందిన తర్వాత అమలు అవుతుంది. ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయం ఈ ప్రక్రియకు నాయకత్వం వహిస్తోంది. ఉన్నత విద్యా శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం, బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్ నిపుణులతో సమావేశాలు జరుగుతున్నాయి. ఐఐటీ డైరెక్టర్లు చర్చల్లో పాల్గొన్నారు. ప్రారంభంలో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్)లో 12?14 ముఖ్య రంగాలపై దృష్టి పెట్టనున్నారు. జాతీయ అభివృద్ధికి కీలకమైన ఈ రంగాలు ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ఎంపిక చేయబడ్డాయి. ఈ పథకం భారత్‌ను ప్రపంచ ప్రతిభా ఆకర్షణలో ముందు నిలుపుతుంది. విదేశాల్లో ఉన్న నిపుణులను తిరిగి తీసుకురావడం ద్వారా పరిశోధనా సామర్థ్యాన్ని పెంచి, సహకారాలను బలోపేతం చేస్తుంది. దీర్ఘకాలిక బంధాలు ఏర్పడటం ద్వారా దేశీయ విద్యా వ్యవస్థకు గ్లోబల్ మాన్యం పెరుగుతుంది. అటల్ ఇన్నోవేషన్ మిషన్ మాజీ డైరెక్టర్ చింతన్ వైష్ణవ్ ప్రకారం, 'భావోద్వేగ సాన్నిహిత్యం, సులభమైన అమలు' ద్వారా ప్రతిభలను ఆకర్షించవచ్చు. ప్రభుత్వం నుంచి లేదా విద్యా శాఖ నుంచి ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇది అనిశ్చితిని పెంచుతోంది. ట్రంప్ ప్రభుత్వం విదేశీ విద్యార్థులకు వీసా నిబంధనలను కఠినతరం చేస్తోంది. దీని ప్రకారం, విద్యార్థులు 4 సంవత్సరాలకు మించి అమెరికాలో ఉండటానికి వీలుండదు. ఈ ప్రతిపాదన భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపనుంది. భారత ప్రభుత్వం కెనడా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలతో కలిసి భారతీయ విద్యార్థులకు అనుకూలమైన విధానాలను రూపొందించడానికి ప్రయత్నిస్తోంది. అలాగే మోదీ జపాన్ పర్యటనలో ఇండియా యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కూడా జరిగింది. ఇది జపాన్ అభివృద్ధికి కూడా తొడ్పడనుంది. ఐదేళ్లలో 50 వేల మంది నైపుణ్యం కలిగిన అర్ధనైపుణ్య కార్మికులను భారతదేశం నుంచి జపాన్‌కు పంపాలని నిర్ణయించారు. దీని ద్వారా జపాన్ ఎదుర్కొంటున్న కార్మికుల కొరత సమస్యను పరిష్కరించడానికి భారత్ సహాయపడుతుంది. అలాగే ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్యను తగ్గించడానికి దేశీయ విద్యా సంస్థలలో నాణ్యత, పరిశోధనలను మెరుగుపరచడంపై ఇండియా దృష్టి సారించింది. వీసా విధానాలపై అమెరికా ప్రభుత్వంతో దౌత్య స్థాయిలో చర్చలు జరపడానికి ఇప్పటికీ భారత్ సిద్ధంగా ఉం భారత్‌లో ప్రొఫెసర్ వేతనాలు (సుమారు 38 వేల డాలర్లు) అమెరికా (1.3?2 లక్షల డాలర్లు)తో పోలిస్తే తక్కువగా ఉండటం, బ్యూరోక్రటిక్ అడ్డంకులు, పరిమిత నిధులు, దీర్ఘకాలిక కాంట్రాక్టుల లోపం వంటి సమస్యలు ఉన్నాయి. వీటిని అధిగమించకపోతే, పథకం పరిమిత ప్రభావానికి మాత్రమే పరిమితమవుతుంది. ఈ ప్రణాళిక భారత్‌లో విద్యా?పరిశోధనా రంగానికి ఒక కీలక మలుపు. కానీ అమలు బలోపేతంపై ఆధారపడి ఉంటుంది. గ్లోబల్ పోటీలో భారత్ ముందుండాలంటే, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# ఎన్నిక జరగకనే చైర్మన్ గా ఆహ్వానం...

**కొట్టే సాయి ప్రసాద్ అత్యుత్సాహం...**

**శ్రీకాళహస్తి ధర్మకర్తల మండలి వింత తీరు...**



శ్రీకాళహస్తి అక్టోబర్ 24. కందనవోలు "ఆలూ లేదు చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం" అన్నట్లు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల తీరు వింత వింతగా ఉంది. శుక్రవారం ఉదయం బిజెపి సభ్యురాలు, సాయంత్రం టిడిపి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈనెల 27న జనసేన పార్టీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయమన్నారు. జనసేన పార్టీకి చెందిన కొట్టే సాయి ప్రసాదును చైర్మన్ గా నియమించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు తగినట్లుగా దేవదాయశాఖ జీవో విడుదల చేసింది. ఇందులో 16 మంది బోర్డు సభ్యులు, ఇద్దరు ప్రత్యేక ఆహ్వానితులు నియమితులయ్యారు. బోర్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మూడో వంతు సభ్యులు ప్రతిపాదించి, బలపరిచిన వ్యక్తి చైర్మన్ అవుతారు. అప్పటివరకు ఆయన అధికారికంగా చైర్మన్ గా ఉండరు. కూటమి ప్రభుత్వం చైర్మన్ గా ప్రకటించిన కొట్టే సాయి ప్రసాద్ అందరికీ ఆహ్వానాలు పంచుతున్నారు. ఆహ్వాన పత్రికలో ధర్మకర్తల మండలి అధ్యక్షుడుగా ఆయన పేరు ఉంది. అధ్యక్షుడి హోదాలో ఆయన ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. ఆయన్ను అధ్యక్షుడిగా నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసి ఉంటే ఆహ్వాన పత్రికల్లో అధ్యక్షుడిగా ముద్రించుకోవచ్చు. (గతంలో కోలా ఆనంద్ ఆ విధంగా జీవో తెచ్చుకున్నారు) అందరితోపాటు ఆయనను కూడా సభ్యుడిగా ప్రభుత్వం నియమించింది. సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి సమావేశంలో అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఆ తర్వాత మాత్రమే ఆయన అధికారికంగా అధ్యక్షుడు అవుతారు. ఆహ్వాన పత్రికల్లో అధ్యక్షుడిగా ఉండటంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

# దువ్వూరు ఎస్వీవీ ఫంక్షన్ హాల్లో "పోలీస కళా-జాగృతి బృందం" నాటక ప్రదర్శన





కందనవోలు దువ్వూరు జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం దువ్వూరు -పిఎస్ పరిధిలోని ఎస్వీవీ ఫంక్షన్ హాల్లో "పోలీస్ కళా-జాగృతి" ఇన్‌ఛార్జ్ జి.నరసరామ్ వారి టీమ్ చే "ఓయువతా... మేలుకో" నాటక మరియు పాటల ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్బంగా దువ్వూరు ఎస్.ఐ. వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా వుంటూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నేరవేర్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని హితువు పలికారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972 కి కాల్ చేసి తెలియ జేయాలన్నారు. దువ్వూరు పి.ఎస్.ఐ. జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు. అలాగే నార్కోటిక్స్ ఏ.ఎస్.ఐ. మల్లయ్య, ఈగల్ టీమ్ అయూబ్, గురుశేఖర్ లు విద్యార్దులతో "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు-జీవితం ముద్దు, మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం-భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు. జెడ్.పి.హెచ్.ఎస్. హెడ్ మాస్టర్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత- విద్యార్థులు "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. "పోలీసు కళా-జాగృతి బృందం" ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది. ఈకార్యక్రమంలో కడప ఫ్యాక్షన్ జోన్ ఎస్.ఐ. సుబ్రహ్మణ్యం, కస్తూర్భ స్కూల్ అధ్యాపకులు, జెడ్.పి.హెచ్.ఎస్.స్కూల్ అధ్యాపకులు, షిర్డీ సాయి స్కూల్ అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్ఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌కి రైల్వే మంత్రిత్వ శాఖ నుండి మైక్రోప్రాసెసర్ నియంత్రకానికి ఆమోదం

కందనవోలు హైదరాబాద్‌హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన ఎమ్ఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బి.ఎస్.ఈ: 532850, ఎన్.ఎస్.ఇ: ఎమ్ఐసిఇఎల్) సంస్థ ఎల్ఇడి వీడియో ప్రదర్శనలు, ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాల రూపకల్పన, అభివృద్ధి మరియు తయారీలో ప్రపంచ నాయకురాలిగా ప్రసిద్ధి చెందింది. సంస్థ ప్రకటన ప్రకారం, పరిశోధన రూపకల్పన మరియు ప్రమాణాల సంస్థ (ఆర్‌డిఎస్‌ఓ), రైల్వే మంత్రిత్వ శాఖ నుండి "ఎల్‌హెచ్‌బి మరియు డబుల్ డెక్కర్ కోచ్‌లలో పైకప్పు అమర్చిన ఎయిర్ కండిషనింగ్ ప్యాకేజీ యూనిట్ కోసం మైక్రోప్రాసెసర్ నియంత్రకం" కు ఆమోదం లభించింది. ఆర్థిక ఫలితాలు:×2025 సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికానికి సంస్థ మొత్తం ఆదాయం రూ. 3841.89 లక్షలు నమోదు చేసింది, ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే 38.77 శాతం వృద్ధి. పన్ను అనంతర లాభం రూ. 216.80 లక్షలు. 2025-26 అర్ధవార్షిక కాలానికి మొత్తం ఆదాయం రూ. 5016.97 లక్షలు, 29.92 శాతం వృద్ధి సాధించగా, పన్ను అనంతర లాభం రూ. 383.50 లక్షలు నమోదు చేసింది. వ్యూహాత్మక భాగస్వామ్యం:×సంస్థ ఇటీవల సింగపూర్ కేంద్రంగా ఉన్న టాప్ 2 ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో అవగాహన పత్రం కుదుర్చుకుంది. దీని ఉద్దేశ్యం తైవాన్‌లోని సెమీకండక్టర్ తయారీ భాగస్వామిని గుర్తించి నెలకు 25,000 నుండి 30,000 వెఫర్‌ల ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించడమే. అదేవిధంగా, సంస్థ ×నియో సెమి ఎస్‌జి ప్రైవేట్ లిమిటెడ్×లో ఈక్విటీ వాటా కొనుగోలు చేసేందుకు ప్రాథమిక ఆమోదం పొందింది. ఈ వ్యూహాత్మక చర్య సంస్థను తదుపరి తరం సాంకేతికతలు మరియు అధిక వృద్ధి అవకాశాలు ఉన్న రంగాలలోకి తీసుకువెళ్తుంది. 1988లో స్థాపించబడిన ఎమ్ఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఐఎస్‌ఓ 9001:2008 మరియు ఐఎస్‌ఓ 14001:2004 ధృవపత్రాలు పొందిన సంస్థ. ఎల్ఇడి వీడియో ప్రదర్శనలు, లైటింగ్ పరిష్కారాలు, టెలికాం సాఫ్ట్‌వేర్, కమ్యూనికేషన్ పరికరాల రంగాలలో నిపుణత కలిగి ఉంది. దేశవ్యాప్తంగా విస్తరించిన సేవా కేంద్రాలతో పాటు, అంతర్జాతీయ మార్కెట్లలో కూడా సంస్థ కార్యకలాపాలను విస్తరిస్తోంది.

# గర్భకోశ వ్యాధులు మరియు పైదూడలపై అవగాహన కార్యక్రమం

కందనవోలు న్యూస్ గడివేములగడివేముల గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆర్ జి యం ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. సుమారు 40 రైతులకు చెందిన 10 ఆవులు 35 గేదెలకు పరీక్షలు చేశారు 23 లేగ దూడలకు నట్టల నివారణ మందు తాపించడం జరిగింది. 16 పశువులకు సాధారణ కేసులకు చికిత్స అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి హరిణి రైతులకు పలు సూచనలు ఇచ్చారు పశువులకు వచ్చే వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని వెంటనే పశువైద్యాధికారుల దృష్టికి తీసుకొచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు. లింగ నిర్ధారణ వీర్యం (ఎస్ ఎస్ ఎస్) 50% సబ్సిడీతో అందుబాటులో



ఉంది 90% పైదొడలు పుట్టే అవకాశం ఉందని రైతులకు తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి తెలిపారు ఈ కార్యక్రమానికి సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు నంద్యాల డివిజన్ పశుగణాభివృద్ధి సంస్థ ఉప సంచాలకులు డాక్టర్ కమలాకర్ డా, మల్లేశ్వరి డా, పావని మరియు గోకులం అటెండర్లు పాల్గొనడం జరిగింది.

# డ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**





కందనవోలు అనంతపురం, డ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లో జరిగిన ఔఆఖీఊ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్) జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్‌తో కలిసి సమీక్ష నిర్వహించిన కలెక్టర్, డ్రగ్స్ నియంత్రణ చర్యలతో పాటు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 మరియు క్యార్ కోడ్ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. డీ-అడిక్షన్ సెంటర్లు, ప్రిజన్ వార్డులు బలోపేతం చేయాలని, డ్రగ్స్ వ్యసన బాధితుల పునరావాసానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్, పంచాయతీ అధికారులు విడిచిపెట్టిన ప్రదేశాలను పర్యవేక్షించి మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలు అరికట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు కేశవ నాయుడు, వసంత బాబు, మురళీకృష్ణ, వీర్రాజు, బి. రామమోహన్ రెడ్డి, ఈబి. దేవి తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు.



కందనవోలు వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కడప నగరంలోని 'పెన్నార్ 'పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లాలోని ఏ.ఆర్, సివిల్ విభాగం లోని కానిస్టేబుల్ నుండి ఎస్.ఐ స్థాయి వరకు సిబ్బంది పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది కి " నేటి కాలంలో పోలీసుల విధినిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం యొక్క పాత్ర " అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలను ఏ.ఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు లు పర్యవేక్షించారు. కార్యక్రమం లో ఆర్.ఐ శివరాముడు, ఆర్.ఎస్.ఐ లు స్వామినాయక్, వెంకటేశ్వర్లు, అప్పలనాయుడు, శ్రీనాథ్, చూడామణి వర్మ, ఎ.ఆర్.ఎస్.ఐ కొండారెడ్డి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించిన వైఎస్ఆర్‌పి కర్నూలు జిల్లా అధ్యక్షులు మరియు కర్నూల్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి

కందనవోలు కర్నూలు×ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నటేకూరు నాయకల్లు ఫ్లై ఓవర్ మధ్య హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు.. ఈరోజు తెల్లవారుజామున బైక్ ను ఢి కొనడంతో బస్సు నుండి ఇందనం లీక్ కావడంతో ప్రమాదం జరిగింది.. విషయం తెలుసుకున్న ఎస్వి మోహన్ రెడ్డి రెడ్డి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మరియు కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ లో క్షతగాత్రులను పరామర్శించారు వారు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో నరసింహులు యాదవ్,శీను,అంజి,భాష తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు బస్సు ప్రమాదంపై జనసేన నాయకులు మరాసు గురు బాబుగ్భ్రాంతి.....




కందనవోలు నంద్యాల...కర్నూలు జిల్లాలో జరిగిన భయానక బస్సు ప్రమాదంపై నంద్యాల జనసేన నాయకులు మరాసు గురు బాబు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నానని జనసేన మరాచు గురు బాబు పేర్కొన్నారు. ఈ విషాద ఘటనతో ఆయన గుండె బరువెక్కిందని సోషల్ మీడియా ద్వారా స్పందించారు.

## జాతీయ రహదారి పనులు తనిఖీ చేసిన కలెక్టర్





కందనవోలు గుంటూరు,జాతీయ రహదారి విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా శుక్రవారం తనిఖీ చేశారు. తాడేపల్లి మండలం కొలనకొండ, బుడంపాడు ప్రాంతాల్లో జరుగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి మరియు డ్రైన్ల నిర్మాణ పనులను పరిశీలించారు.వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైన్లు నిర్మించాలని, మంగళగిరి?తాడేపల్లి నగరపాలక సంస్థతో జాతీయ రహదారుల అధికారులు సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.కాజా టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ సెంటర్, మరుగుదొడ్లు పరిశీలించి, వాహనదారుల సౌకర్యాలపై సూచనలు ఇచ్చారు.కాజా నుండి గన్నవరం వరకు జరుగుతున్న వెస్ట్ బైపాస్ పనులు తుది దశలో ఉన్నాయని, డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజనా సింహా, ప్రాజెక్ట్ డైరెక్టర్ పార్వతీశం, ఎంటీఎంసీ కమిషనర్ ఆలీమ్ భాష, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎం గ్రీన్ ఎనర్జీ సోలార్ ప్రాజెక్టుకు కేటాయించిన భూమిని పరిశీలించిన. జెసి...


కందనవోలు పాణ్యం...పాణ్యం మండలం, కందికాయలపల్లె గ్రామంలో నిర్మించే ఏఎం గ్రీన్ ఎనర్జీ సోలార్ ప్రాజెక్టు కు కేటాయించిన భూమిని శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ ఏఎం గ్రీన్ ఎనర్జీ సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి దాదాపు 68 ఎకరాల భూమి కేటాయించడం జరిగిందన్నారు. ఈ భూమికి సంబంధించి హద్దులు మ్యాపులను జెసి పరిశీలించి ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు సలహాలను రెవెన్యూ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, తహసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, సోలార్ ప్రాజెక్టు ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## ఫిట్నెస్ లేని ప్రైవేట్ బస్సులు రోడ్లపై దూసుకుపోతున్నా..

### చూసి చూడనట్లుగా ప్రభుత్వ యంత్రాంగం..



అక్టోబర్ 24 కందనవోలు న్యూస్:ఆదోని?బళ్లారి మార్గంలో ప్రైవేట్ బస్సుల నిర్లక్ష్య యాత్రలు కొనసాగుతున్నాయి. ప్రతి రోజు వందలాది ప్రయాణికులు ప్రాణాలను పణంగా పెట్టి ఫిట్నెస్ లేని బస్సుల్లో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందనీ ఆరోపిస్తున్నారు. అక్టోబర్ 18 వ తేదీన శనివారం రాత్రి మరో ప్రమాదం ఆలస్యంగా వెలుగు చూసింది ఈ నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.రాత్రి 7:40 గంటలకు కురువల్లి గ్రామ సమీపంలోకి రాగానే బళ్లారి నుండి ఆదోని కి వస్తున్న కేఎంఎస్ ప్రైవేట్ బస్సులో ఉన్నట్టుండి డ్రైవర్ ముందు ఉన్న పెద్ద అద్దాలు పెద్ద శబ్దంతో పగిలిపోయింది. ఆ క్షణాల్లోనే గాజు ముక్కలు ఎగిరి ప్యాసింజర్లపై పడి పలువురు గాయపడ్డారు. తీవ్ర గాయాలపాలైన వారిని గుట్టు చప్పుడు కాకుండా ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకరికి చికిత్స అందించారు మిగతా వారిని అదే బస్సులో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని సమాచారం.ప్రైవేట్ బస్సులు ఫిట్నెస్ లేకుండా, కెపాసిటీకి మించి ప్రయాణికులను తీసుకెళ్లినా ఆర్టీవో అధికారులు మాత్రం చూపు తిప్పుకున్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో కూడా ఇలాంటి ఘటనలు పలు మార్లు జరిగినా చర్యలు మాత్రం తీసుకోలేదు.ప్రజలు ఇప్పుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ?"ప్రాణాల విలువ ఉందా? లేక లైసెన్స్ ఫీజు చెల్లించడమే సరిపోతుందా?" అని.ఫిట్నెస్ లేకుండా నడుస్తున్న బస్సులను వెంటనే ఆపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని చిన్న టేకూర్ లాంటి ఘటనలు జరగక ముందే చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆర్టీవో అధికారులను డిమాండ్ చేస్తున్నారు.నిర్లక్ష్యం కొనసాగితే మరెన్ని ప్రాణాలు బలవుతాయో..?ఆదోని?బళ్లారి మార్గం మళ్లీ రక్తమోడే రహదారిగా మారుతుందా? అనిప్రజలు ఆందోళన చెందుతున్నారు?

## ధర్మకర్తల మండలి సమావేశం

కందనవోలు శ్రీశైలం నిర్వహించబడింది.ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ఎ.వి.రమణ, బి. రవణమ్మ, జి. లక్ష్మీశ్వరి, కె.కాంతివర్ధిని, శంకరశెట్టిపిచ్చయ్య, జె.రేఖాగౌడ్, ఎ.అనిల్‌కుమార్, డి. వెంకటేశ్వర్లు, బి. వెంకటసుబ్బారావు, సిహెచ్ కాశీనాథ్, యం.మురళీధర్, సుబ్బలక్ష్మి, పి.యు. శివమ్మ, జి. శ్రీదేవి మరియు ప్రత్యేక ఆహ్వానితులు కె.నాగమల్లేశ్వరరావు, వి. కోటారెడ్డి, బి.చంద్రమౌళీశ్వరరెడ్డి, కె. సుధాకరరెడ్డి, వి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రివర్యుల క్షేత్ర పర్యటన, అన్నప్రసాదవితరణ, ఆలయ ఆదాయవ్యయాలను వివరించారు. అలాగే దేవస్థానం భక్తులకు ఏర్పాటు చేస్తున్న దర్శన,వసతి సదుపాయాలు, మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులు తదితర అంశాలను వివరించారు. అనంతరం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడుగారు మాట్లాడుతూ కార్తికమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. అలాగే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు, పార్కింగ్ ప్రదేశాలు తదితర అంశాలపై చర్చించారు. సామాన్య భక్తులకు మెరుగైన దర్శన వసతి సదుపాయాలను అందించడంలో సహాయ సహకారాలను అందించాలన్నారు. నూతనంగా ప్రవేశపెట్టబడిన , అక్టోబరు 31వ తేదీన జరిగే కృష్ణమ్మహారతి, నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయాలన్నారు. ఈ కార్యక్రమములో పలు విభాగాధిపతులు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.




## దళిత మహిళను అవమాన పరిచిన ఆలయ ఈ.ఓ.దీప్తి రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి: బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేశవ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాస్

కందనవోలు అలంపూర్అమ్మ వారి ఆలయంలో బతుకు దేరవు కొరకు అని టెండర్ వేసుకొని తక్కువ ధరకు కోటింగ్ వేసి టెండర్ దక్కించు కుంటే మాదిగ కులమని, అన్య మతస్థురాలు అని టెండర్ రద్దుచేసి మళ్ళీ టెండర్ కి పిలిచిన ఆలయ ఈవో దీప్తి రెడ్డి పై చర్యలు తీసుకోవాలని బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేశవ రావు, వ్యవసాయ శాఖ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాస్,ఖీూఖ టీం నియోజకవర్గ ఇంచార్జి బోరవెల్లి మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవేళ అన్య మతస్థురాలు ఉంటే అలంపూర్ ఎమ్మార్వో ఎస్సీ మాదిగగా కుల ధ్రువీకరణ పత్రం ఏ విధంగా ఇస్తారు, ఒకవేళ క్రిస్టియన్ అయితే బీసీ –సి సర్టిఫికెట్ ఇవ్వాలి కదా! అవి ఏవి పరిగణంలోకి తీసుకోకుండా ఈఓ కేవలం దళితులు అంటే మరుగుదొడ్లు మూత్రశాలలు కడగడానికి, చెప్పుల దగ్గర కాపుల ఉండడానికి , రోడ్లు ఊడవడానికి మాత్రమే పనికొస్తారని ధోరణితో పనిచేస్తున్నారు. అదే విధంగా ఈఓ రాజశేఖర్ శర్మ అనే వ్యక్తికి అన్ని సమాచారాలు ఇచ్చి అతనితో ప్రెస్ మీట్ పెట్టించి అలంపూర్ లో మత కలహాలు పెట్టే విధంగా మాట్లాడుతూ టెండర్ దారులనైన పై శ్రీలత పై కంప్లైంట్ ఇవ్వడం కరెక్ట్ పద్ధతి కాదని అన్నారు ఇదేవిధంగా గతంలో ప్రవర్తించడంతో శ్రీశైలం, తిరుపతిలో ఇతని పై కేసు నమోదు అయ్యాయని అన్నారు. మేము జోగులంబ ఆలయం గురించి గానీ దేవాలయాలు ప్రతిష్ట దిగజార్చే విధంగా కానీ ఎక్కడ మాట్లాడలేదని అన్నారు. ఒకవేళ ఆ విధంగా మాట్లాడితే రుజువు చేసే దమ్ము ధైర్యం మీకు ఉందా.మీకంటే ఎక్కువ మాకు దేవాలయంపై భక్తి, ప్రేమ ఉంది కాబట్టే గతంలో ఆలయ అభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు చేసామన్నారు. ఇప్పటికైనా ఈవో తన వైఖరి మార్చుకొని తక్కువ రేటుకు కోటింగ్ వేసిన అప్రూవల్ ఇచ్చి న్యాయం చేయాలని కోరారు.అదే విధంగా అలంపూర్ పోలీస్ స్టేషన్ కి వెళ్ళి టెంపుల్ ఈఓ పైన ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేశవ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాస్, ఖీూఖ టీం నియోజకవర్గ ఇంచార్జి బోరవెల్లి మహేష్,నాయకులు రవి చందర్, లక్ష్మణ్, మహేందర్,ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నాగేందర్, వినోద్, నవీన్,మధు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ లక్మణ్, ధర్మ చక్ర తదితరులు పాల్గొన్నారు




## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మరకత శివలింగానికి అభిషేక పూజలు



పుంగనూరు, కందనవోలు, అక్టోబర్ 24:–సదుం మండలం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం లో కార్తీక మాసం సందర్భంగాశ్రీ అబిష్ట మృత్యుంజయ మరకత శివలింగానికి ప్రతి రోజు అభిషేక కార్యక్రమాలు పంచామృతాభిషేకం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈనెల 22వ తేదీ నుంచి నవంబర్ నెల 20వ తేదీ వరకు అభిషేక కార్యక్రమాలు ప్రతిరోజు మరకత శివలింగానికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంకటరమణ శర్మ ,సాయినాథ్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కావున పెద్ద ఎత్తున భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు కోరారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



కందనవోలు కర్నూలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం పోస్టర్‌ను కర్నూలు జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా ఇంచార్జి ఎస్వీ మోహన్ రెడ్డి తమ స్వగ్రామంలో ఆవిష్కరించారు.ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కర్నూలు పట్టణంలోని కార్యకర్తలు, ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలోలారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు



పుంగనూరు, కందనవోలు,అక్టోబర్ 24 :– పులిచెర్ల మండలం కల్లూరు పీలేరు మార్గంలోని పెట్రోల్ బంక్ వద్ద ఆగి ఉన్న లారీని వెనుక వైపు నుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న కల్లూరు పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి గాయపడిన డ్రైవర్ ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఓటర్లకు సౌక్యమంతంగా ఉండేలా పోలింగ్ కేంద్రాలు

### అదనంగా 60 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

### కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ విశ్వనాథ్

కందనవోలు కర్నూలునియోజకవర్గంలో ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అందరికీ అందుబాటులో ఉండేలా అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కర్నూలు నియోజకవర్గంలో ఇప్పటికీ ఉన్న 258 పోలింగ్ కేంద్రాలకు అదనంగా మరో 60 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రూపొందించిన ప్రతిపాదనలపై ఆర్వో చర్చించారు. గతంలో ఓటర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఒక్కో పోలింగ్ బూత్‌లో 1200 మంది వరకు ఓటర్లు ఉండేలా చూసుకొని అధికారులు, బిఎల్వోలు సంయుక్తంగా 60 పోలింగ్ బూత్‌లను గుర్తించామన్నారు. వీటిపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 27 లోపు తెలియజేయాలని సూచించారు. అందరి ఆమోదంతోనే ఎన్నికల సంఘానికి నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

# మూడేళ్ల క్రితం ప్రాణాంతకమైన జబ్బు.. భరించలేనంత బాధను జయించాను..!




మైదానంలో అతడొక పరుగుల యంత్రం. క్రీజులోకి వచ్చాడంటే మెరుపు షాట్లతో ప్రత్యర్థి బౌలర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తాడు. ఐపీఎల్‌లో ఎన్నో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడిన ఈ కుర్రాడు.. టీమిండియా మ్యాచ్ విన్నర్‌గా అవతరించాడు. ఇటీవలే ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా.. జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు తిలక్ వర్మ ఉత్కంఠ రేపిన ఫైనల్లో చిరస్మరణీయం ఆటతో అభిమానుల గుండెల్లో నిలిచిన తిలక్.. మూడేళ్ల క్రితం ప్రాణాంతకమైన జబ్బుతో బాధ పడ్డాడు. ఇప్పటివరకూ రహస్యంగానే ఉన్న ఈ విషయాన్ని 'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్' అనే షోలో వెల్లడించాడీ చిచ్చరపిడుగు. ఇంతకూ ఆ సమస్య నుంచి ఎలా బయటపడ్డాడో తెలుసుకుందాం..పొట్టి క్రికెట్‌లో దూకుడే కాదు పరిస్థితులకు తగ్గట్టు ఆడడం ఎంతో ముఖ్యం. అవసరాన్ని బట్టి గేర్ మార్చి.. మ్యాచ్ విన్నర్‌గా నిలిచే ఆటగాళ్లు కొందరే. అలాంటి వాళ్లలో తిలక్ వర్మ ఒకడు. గత రెండు ఐపీఎల్ సీజన్లలో పరుగలు వరద పారించిన ఈ యువకెరటం.. టీమిండియా తరఫున హ్యాట్రిక్ టీ20 శతకాలతో చరిత్ర సృష్టించాడు. ఆటే కాదు ఫిట్‌నెస్‌లోనూ తిరుగులేని తిలక్.. గడ్డు రోజుల్ని ఎదుర్కొన్నాడు. 2022లో భారత ఏ జట్టుతో పాటు బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాడీ యంగ్ క్రికెటర్.తొలి అనధికారిక టెస్టులో విధ్వంసంక బ్యాటింగ్ చేసిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 33 బంతుల్లోనే సెంచరీ కొట్టేశాడు. .. అయితే.. ఆ తర్వాత ఒక్కసారిగా అనారోగ్యంతో ఇబ్బంది పడ్డాడు. అప్పటిదాకా దంచేసిన అతడు 101ఆ సమయంలో ముంబై ఇండియన్స్ సహ యజమాని ఆకాశ్ అంబానీ.. బీసీసీఐ ఎంతో సహకరించారు. వెంటనే ఆస్పత్రిలో చేర్పించి వైద్యం అందించారు. వారి సాయాన్ని నేను మరువలేను అంటున్నాడీ ఆసియా కప్ హీరో.'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్' అనే టీవీ షోలో హోస్ట్ గౌరవ్ కపూర్ తో మాట్లాడుతూ సంచలన విషయాలు పంచుకున్నాడు తిలక్. 'నా మొదటి ఐపీఎల్ తర్వాత ఆరోగ్య సమస్యలు మొదలయ్యాయి. అయితే.. నేను ఫిట్‌గా ఉండేందుకు ప్రాధాన్యం ఇచ్చేవాడిని. కానీ, నా వల్ల కాలేదు. ఆ సమయంలోనే.. 'రాబ్డోమయోలిసిస్' అనే ప్రాణాంతకమైన వ్యాధి ఉన్నట్టు నిర్ధారించారు వైద్యులు. ఈ జబ్బు సోకిందంటే ఒంట్లోని కండరాలు విరిగిపోతాయి. టెస్టు జట్టులో చోటే లక్ష్యంగా పెట్టుకున్న నేను దేశవాళీలో ఆడుతూ.. ఏ సిరీస్‌లో రాణిస్తున్న రోజులవి. ఐస్ బాత్ మాత్రమే చేసేవాడిని. అయితే.. నా శరీరానికి కోలుకునేందుకు తగినంత సమయం ఇవ్వలేదు. విశ్రాంతి తీసుకోవాల్సిన రోజుల్లోనూ జిమ్‌కు వెళ్లేవాడిని. ఫలితంగా కండరాల మీద ఒత్తిడి పెరిగి.. ముక్కలవ్వసాగాయి. ఫలితంగా.. నరాలు చాలా గట్టిగా మారేవి. అప్పుడు నేను బంగ్లాదేశ్‌లో ఏ జట్టుతో అనధికారిక టెస్టు ఆడుతున్నా. కండరాల నొప్పిని భరిస్తూనే సెంచరీ కొట్టాను. కానీ, శతకం తర్వాత నా కళ్లు మసకగా మారాయి.

# విరాట్-రోహిత్ ఆఖరి మ్యాచ్

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. ఈ పేర్లు కేవలం ఆటగాళ్లవి కాదు.. భారత క్రికెట్‌కు గర్వకారణం. వీరిద్దరివి రెండు పేర్లైనా వారి ఆటతీరు ఒకటే.. వారి పోరాటం ఒకే కథలా సాగుతుంది. రో-కో అని అంటేనే అభిమానుల్లో రోమాలు నిక్కబొడుచుకుంటాయి. వారు జట్టులో ఉంటే అంత ధైర్యం. టీమిండియా చీకటి నుంచి విజయకాంతుల్లోకి రావడానికి కారణమైన ఆ జోడీ.. ఓటమిలో కూడా ఆశను నింపింది. కానీ ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరగబోయే మూడో మూన్డే వీరిద్దరికీ ఆస్ట్రేలియా గడ్డపై భారత్ తరఫున ఆడే చివరి మ్యాచ్ అయ్యే అవకాశం ఉంది.రోహిత్ శర్మ మొదటిసారి 2007-08లో వన్డే సిరీస్ కోసం ఆస్ట్రేలియా వచ్చాడు. విరాట్ కోహ్లీ సీనియర్ జట్టుతో 2011-12 సీజన్‌లో పర్యటించాడు. అడిలైడ్‌లో టెస్ట్ సెంచరీ చేసి తన ముద్ర వేశాడు. వచ్చే రెండేళ్లలో ఆస్ట్రేలియాలో ఎలాంటి వన్డే సిరీస్‌లు లేకపోవడం వల్ల ఈ జోడీ మళ్లీ భారత్ తరఫున ఆస్ట్రేలియాలో ఆడుతుందా అని ఊహించడం కష్టంగా మారింది. వయస్సు పెరగడం, కొత్త ఆటగాళ్ల రాక నేపథ్యంలో సిడ్నీలో జరిగే ఈ మ్యాచ్ వీరిద్దరికీ ఆస్ట్రేలియాలో చివరి వన్డే కావచ్చు.రోహిత్ శర్మ అక్టోబర్ 23న జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోని రెండో వన్డేలో 97 బంతుల్లో 73 పరుగులు చేసి కొంత ఊరట పొందాడు. అయితే విరాట్ కోహ్లీ మాత్రం ఈ సిరీస్‌లో ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ డకౌట్ అయ్యాడు. వన్డే క్రికెట్ చరిత్రలో కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌లలో డకౌట్ అవ్వడం ఇదే తొలిసారి. కోహ్లీ వరుస




వైఫల్యం, రోహిత్-కోహ్లీల వయస్సుపై వస్తున్న కామెంట్లు.. ఇది వారి అంతానికి ప్రారంభమా అని అభిమానులను ఆలోచింపజేస్తున్నాయి.
ఆస్ట్రేలియా ఇప్పటికే మొదటి రెండు మ్యాచ్‌లలో విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో రోహిత్, కోహ్లీల ఉనికి కారణంగా మూడో వన్డే క్రికెట్ అభిమానులకు అత్యంత కీలకంగా మారింది. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రేక్షకులు ఈ ఇద్దరి నుంచి భారీ ఇన్నింగ్స్‌ను ఆశిస్తున్నారు. గౌతమ్ గంభీర్ కోచింగ్‌లోని భారత జట్టు 0-3తో క్లీన్ స్వీప్ అవ్వకుండా తప్పించుకోవాలని చూస్తోంది. అయితే భారత్ తరఫున గణాంకాలు అనుకూలంగా లేవు. సిడ్నీలో భారత్ గత ఐదు వన్డే మ్యాచ్‌లలో ఒక్క మ్యాచ్‌లో మాత్రమే విజయం సాధించింది. ఈ కీలకమైన మ్యాచ్‌లో రోహిత్-కోహ్లీ జోడీ తమ ముద్ర వేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌పై సునీల్ గవాస్కర్ సంచలనం!

ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డేలో భారత్ రెండు వికెట్ల తేడాతో ఓడిపోవడంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కోల్పోయింది. దాదాపు ఏడు నెలల విరామం తర్వాత భారత జట్టులోకి తిరిగి వచ్చిన విరాట్ కోహ్లీ.. తొలి రెండు వన్డేల్లో ఘోరంగా విఫలమయ్యాడు. రెండు మ్యాచ్‌ల్లోనూ కోహ్లీ డకౌట్ అయ్యాడు. ముఖ్యంగా రెండో వన్డేలో 4 బంతులు ఆడి డకౌట్ అయిన తర్వాత విరాట్ కోహ్లీ తన గ్లౌవ్స్‌ను అడిలైడ్ ప్రేక్షకులకు చూపించడంతో ఇది అన్ని ఫార్మాట్ల నుంచి ఆయన రిటైర్మెంట్‌కు సంకేతమనే ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఈ ఊహాగానాలను పూర్తిగా తోసిపుచ్చారు.ఈ క్రమంలో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ.. భారత క్రికెట్‌కు విరాట్ కోహ్లీ చేసిన భారీ సేవలను దృష్టిలో ఉంచుకుని.. ఒకట్రెండు వైఫల్యాలు సహజమేనని.. అవి కోహ్లీకి అనుమతించదగినవేనని పేర్కొన్నారు. విరాట్ కోహ్లీలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉందని సునీల్ గవాస్కర్ నమ్మకంగా చెప్పారు. అంతే కాకుండా సిరీస్‌లోని మూడో వన్డేలో సిడ్నీ వేదికగా ఈ స్టార్ బ్యాటర్ భారీ ఇన్నింగ్స్ ఆడతారని ఆయన జోస్యం కూడా చెప్పారు. "చూడండి, ఆ మనిషి 14,000 కంటే ఎక్కువ పరుగులు, 52 వన్డే సెంచరీలు, 32 టెస్ట్ సెంచరీలు చేశాడు. అతను వేల వేల పరుగులు చేశాడు, కాబట్టి ఒకటి రెండు వైఫల్యాలు సహజం, అవి అతనికి అనుమతించబడతాయి" అని అన్నారు.




# శ్రీలంక మ్యాచ్‌కు మళ్లీ అడ్డుపడిన వరుణుడు.. టాస్ ఆలస్యం..!




మహిళల వన్డే ప్రపంచ కప్‌లో శ్రీలంక మ్యాచ్ అంటే చాలు వరుణుడు వచ్చేస్తున్నాడు. ఆతిథ్య జట్టుకు స్వదేశంలో గెలిచే అవకాశం ఇవ్వకుండా అడ్డు తగులుతున్నాడు. ఇప్పటికే కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో మూడు మ్యాచ్‌లు రద్దు కాగా.. మరోసారి లంక మ్యాచ్‌కు ఆటంకం కలిగిస్తోంది వర్షం. శుక్రవారం పాకిస్థాన్‌తో జరగాల్సిన మ్యాచ్ ప్రారంభానికి ముందే స్టేడియంలో నీళ్లు కుమ్మరించి వెళ్లాడు వరుణుడు. కాసేపటికి వర్షం తగ్గినా తడి ఔట్‌ఫీల్డ్ కారణంగా టాస్ ఆలస్యం కానుంది.ప్రపంచ కప్‌లో వర్షం దెబ్బతో శ్రీలంక, పేలవ బ్యాటింగ్‌తో పాకిస్థాన్ సెమీస్ బెర్తును చేజార్చుకున్నాయి. ప్రస్తుతం నాలుగు పాయింట్లతో ఉన్న రెండు జట్లకు ఇదే ఆఖరి లీగ్ మ్యాచ్. దాంతో.. విజయంతో టోర్నీని ముగించాలని పాక్, లంక కెప్టెన్లు పట్టుదలతో ఉన్నారు.ఇప్పటివరకూ స్వదేశంలో ఒక్క మ్యాచ్ కూడా పూర్తిగా ఆడని చమరి ఆటపట్టు బృందం.. పాక్‌తో మ్యాచ్ అయినా నిరాటంకంగా సాగాలని కోరుకుంది. కానీ, టాస్‌కు ముందే ప్రేమదాస స్టేడియాన్ని వరుణుడి ముంచెత్తడంతో.. మధ్యాహ్నం3:00 గంటలకు వేయాల్సిన టాస్ వాయిదా పడింది. ఇప్పటికే గంటన్నర సమయం వృథా కావడంతో ఓవర్లు కుదించి ఆడించే అవకాశముంది.

# జూనియర్ హాకీ వరల్డ్‌కప్ నుంచి తప్పుకున్న పాకిస్థాన్



న్యూఢిల్లీ: భారత్‌లో జరగనున్న జూనియర్ హాకీ వరల్డ్ కప్‌నుంచి పాకిస్థాన్ వైదొలగినట్లు అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ ధ్రువీకరించింది. నవంబర్ 28 నుంచి డిసెంబర్ 28వ తేదీ వరకు జూనియర్ హాకీ వరల్డ్‌కప్ జరగాల్సి ఉన్నది. చెన్నై, మధురై వేదికల్లో ఆ మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే పాకిస్థాన్ తప్పుకున్న నేపథ్యంలో ఆ స్థానంలో మరో జట్టును ప్రకటించనున్నట్లు హాకీ ఫెడరేషన్ పేర్కొన్నది. వాస్తవానికి టోర్నీలోని గ్రూప్ బీలో పాకిస్థాన్ ఉన్నది. ఆ గ్రూపులోనే భారత్, చిలీ, స్విట్జర్లాండ్ దేశాలు ఉన్నాయి.భారత్‌లో జరుగుతున్న టోర్నీల నుంచి పాకిస్థాన్ వైదొలగడం ఇదే రెండో సారి. ఇటీవల మెన్స్ ఆసియాకప్ నుంచి కూడా పాక్ టీమ్ తప్పుకున్నది. బీమార్‌లోని రాజ్‌గిర్‌లో ఆ టోర్నమెంట్ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ ఏడవ తేదీ వరకు జరిగింది. పెహల్గామ్ ఉగ్రదాది తర్వాత రెండు దేశాల మధ్య క్రీడా సంబంధాలు బలహీనపడిన విషయం తెలిసిందే. జూనియర్ హాకీ వరల్డ్‌కప్ నుంచి పాకిస్థాన్ తప్పుకున్న విషయంపై తమకు సమాచారం లేదని హాకీ ఇండియా పేర్కొన్నది.

# మూడో వన్డేకు ఎడ్వర్డ్స్.. టీ20ల్లోకి మ్యాక్స్‌వెల్

సిడ్నీ: ఇండియాతో ఆదివారం సిడ్నీలో జరిగే మూడో వన్డే(ంజూలఎఔఆ) కోసం ఆస్ట్రేలియా జట్టు మార్పులు చేసింది. న్యూ సౌత్‌వేల్స్ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్‌ను జట్టులోకి తీసుకున్నది. ఇక రెండు జట్ల మధ్య జరిగే టీ20ల కోసం గ్లెన్ మ్యాక్స్‌వెల్, బెన్ డ్వార్షియస్ కు కూడా అవకాశం ఇచ్చింది. మరో ఫాస్ట్ బౌలర్ మహలి బియర్డ్‌మ్యాన్‌కు కూడా టీ20ల్లోకి తీసుకున్నారు. ఆటగాళ్ల మార్పు గురించి క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటన చేసింది. వన్డే బృందం నుంచి మార్నస్ లబుషేన్‌ను కూడా తప్పిస్తున్నట్లు పేర్కొన్నది. క్వీన్స్‌ల్యాండ్ షెఫీల్డ్ టోర్నీలో పాల్గొనేందుకు అతనికి పర్మిషన్ ఇచ్చారు.జోష్ హేజిల్‌వుడ్, సీన్ అబ్బాట్ .. టీ20 సిరీస్‌లో చివరి మ్యాచ్‌లను మిస్‌కానున్నారు. హేజిల్‌వుడ్ కేవలం తొలి రెండు టీ20లను మాత్రమే ఆడనున్నారు. పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో ఆడిన మాథ్యూ కుహనేమాన్.. రెండో వన్డేకు మిస్ అయ్యాడు. జంపా జట్టులోకి రావడంతో అతన్ని తప్పించారు. అయితే సిడ్నీలో జరిగే మూడో వన్డేకు మళ్లీ అతన్ని తీసుకున్నారు. అదనపు వికెట్ కీపర్‌గా జోష్ ఫిలిప్‌ను తీసుకున్నారు. మ్యాక్స్‌వెల్ చివరి మూడు టీ20 మ్యాచుల్లో ఆడనున్నాడు.20 ఏళ్ల బౌలర్ బియర్డ్‌మ్యాన్‌ను చివరి మూడు టీ20 మ్యాచ్‌లకు ఎంపిక చేశారు. దేశవాళీ లీగ్ మ్యాచుల్లో బియర్డ్‌మ్యాన్ సంచలనం సృష్టిస్తున్నాడు. దీంతో అతనికి జాతీయ జట్టులో అవకాశం కల్పించనున్నారు. ఇటీవల ఇండియా ఏతో జరిగిన సిరీస్‌లో ఆస్ట్రేలియా ఏ తరఫున ఎడ్వర్డ్స్ రాణించాడు. దీంతో అతనికి మూడో వన్డే కోసం పిలుపు ఇచ్చారు.





# సినిమా



## ఫ్లాప్స్‌తో హ్యాట్రిక్.. పాపం జాన్వీ ఇప్పుడేం చేస్తోంది?

జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి ఏళ్లకు ఏళ్లు పూర్తి అవుతున్నా ఇప్పటి వరకు కమర్షియల్ బ్రేక్ దక్కించుకోలేక పోయింది. ఏడు సంవత్సరాల్లో జాన్వీ కపూర్ నటించిన చాలా సినిమాలు హిందీ ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో జాన్వీ కపూర్ పాత్రల గురించి మాట్లాడుకోవడం మనం చూశాం. కానీ ఆయా సినిమాలు కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రం మనం చూడలేక పోయాం. ఆమె కేవలం గ్లామర్ వల్ల ఆఫర్లను సొంతం చేసుకుంటుంది. నెపో కిడ్ కావడం వల్ల కూడా కొన్ని సినిమా ఆఫర్లు ఆమె తలుపు తడుతున్నాయి. ఇప్పటికే బాలీవుడ్‌లో ఆమెపై ఆసక్తి తగ్గింది. పెద్ద సినిమాల్లో ఆమెకు కనీసం ఆఫర్లు రావడం లేదు, చిన్నా చితక సినిమా ఆఫర్లు మాత్రమే ఆమె తలుపు తడుతున్నట్లుగా తెలుస్తోంది. అందుకే ఆమె ఈ మధ్య కాలంలో జాన్వీ కపూర్ హిందీ సినిమాలకు కమిట్ కాలేదని అంటున్నారు. జాన్వీ కపూర్ బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ కెరీర్ ఆరంభం నుంచి జాన్వీ కపూర్ సినిమాలు సెట్స్ పై ఉండగానే కొత్త సినిమాలను చేయడం పనిగా పెట్టుకుంది. కానీ జాన్వీ కపూర్ ఇప్పుడు మాత్రం ఒక్క సినిమాకు సైన్ చేయలేదు.



ప్రస్తుతం ఆమె చేస్తున్న తెలుగు సినిమా పెద్ది మాత్రమే సెట్స్ పై ఉంది. అది కాకుండా అల్లు అర్జున్ - అట్లీ కాంబో మూవీలోనూ ఈమె కీలక పాత్రలో కనిపించబోతుందని అంటున్నారు. ఆ సినిమాపై అధికారిక ప్రకటన రాలేదు. అది కాకుండా మరే సినిమా గురించి ప్రచారం లేదు, ప్రకటన లేదు. అందుకే జాన్వీ కపూర్ గురించి సోషల్ మీడియాలో ముఖ్యంగా బాలీవుడ్ ప్రేక్షకులు రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. నెట్టింట ఆమె షేర్ చేస్తున్న అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి, కానీ ఆమె సినిమాలు మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకోలేక పోవడం విచారకం. బాలీవుడ్‌లో జాన్వీ కపూర్ కెరీర్ నిలబడాలి అంటే ఒక సాలిడ్ సక్సెస్ అవసరం ఖచ్చితంగా ఉంది.రామ్ చరణ్ పెద్ది సినిమాలో జాన్వీ కపూర్ ఈ ఏడాది జాన్వీ కపూర్ నటించిన మూడు హిందీ సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో మొదటగా హోమ్ బౌండ్ సినిమా నిలిచింది. ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా చాలా నమ్మకంతో పరమ్ సుందరి సినిమాతో జాన్వీ కపూర్ వచ్చింది. పరమ్ సుందరి సినిమాలో జాన్వీ కపూర్ అందంతో పాటు, సినిమా ప్రమోషన్ సమయంలో విడుదల చేసిన వీడియోల కారణంగా అంచనాలు పెరిగాయి. కానీ సినిమా అంచనాలను అందుకోవడంలో పూర్తిగా విఫలం అయింది. సినిమా కోసం జాన్వీ చేసిన రెయిన్ డాన్స్ బూడిదలో పోసిన పన్నీరు అయింది. పరమ్ సుందరి ఒక పక్కా కమర్షియల్ రొమాంటిక్ మూవీ అని అంతా నమ్మకంగా ఉన్నారు. కానీ సినిమా విషయంలో అందరి అంచనాలు తారు మారు అయ్యాయి. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది ఇక ఈ ఏడాది చివరగా సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి సినిమాతో వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మినిమం వసూళ్లు రాబట్టలేకపోయింది. తులసీ కుమారి పాత్రలో జాన్వీ కపూర్ చాలా అందంగా కనిపించింది. కానీ ఆమెకు సినిమా కమర్షియల్ బ్రేక్‌ను తెచ్చి పెట్టలేదు. ఈ ఏడాదిలో ఏకంగా మూడు ఫ్లాప్స్ తో హ్యాట్రిక్ పడ్డ జాన్వీ కపూర్ బాలీవుడ్ సినిమాలకు బ్రేక్ తీసుకోవాలని భావిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే కమిట్ అయిన రెండు సినిమాలను సైతం ఆమె అగ్రిమెంట్ చేసుకోకుండా క్యాన్సల్ చేసిందని తెలుస్తోంది. జాన్వీ కపూర్ సినీ కెరీర్‌ను బోనీ కపూర్ సెట్ చేసేందుకు రెడీ అవుతున్నాడని, అందుకోసం బోనీ కపూర్ స్వయంగా కథలు వింటున్నాడని అంటున్నారు. బోనీ కపూర్ నిర్మాణంలో జాన్వీ కపూర్ సినిమా ఉండే అవకాశం ఉంది. అది వచ్చే ఏడాదిలో వస్తుందా లేదా అని తెలియాల్సి ఉంది. 2026 లో జాన్వీ కపూర్ పెద్దితో కాకుండా మరే సినిమాతో రాకపోవచ్చు అని ఆమె సన్నిహితులు ఆఫ్ ది రికార్డ్ చెబుతున్నారు. ఈసారి హిందీలో వస్తే జాన్వీ కపూర్ గట్టిగా రావాలని ప్రయత్నాలు చేస్తుందట. ఆమె ప్రయత్నాలు ఎంత వరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

## బిగ్ బాస్ హౌస్ నుంచి ఆమె ఎగ్జిట్.. రీజన్ ఏంటి..?

: బిగ్ బాస్ సీజన్ 9లో వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వచ్చిన అయేషా హౌస్ నుంచి బయటకు వెళ్తుందన్న టాక్ బయటకు వచ్చింది. సీజన్ 9 ఫైర్ స్టోర్మ్ గా వచ్చిన ఆరుగురు వైల్డ్ కార్డ్ కంటెస్టెంట్స్ లో అయేషా చాలా ఎనర్జిటిక్ గా కనిపించింది. వచ్చీ రాగానే ఆమె హౌస్ లో మిగతా కంటెస్టెంట్స్ లా సేఫ్ ఆట ఆడకుండా పాత కంటెస్టెంట్స్ ని టార్గెట్ చేస్తూ ఆమె ఆడుతూ వచ్చింది. రెండు వారాల ఆటలోనే అయేషా ఎలాంటిది.. ఎలా ఆడుతుంది అన్న విషయం క్లారిటీ వచ్చింది. అయేషా హౌస్ నుంచి బయటకు.. బిగ్ బాస్ సీజన్ 9లో అయేషా ఇప్పుడిప్పుడే ఆట మీద తన పట్టు సాధిస్తుందని తెలుస్తుంది. ఐతే ప్రస్తుతం హౌస్ లో దొంగల టాస్క్ నడుస్తుంది. అందులో కూడా ఆమె యాక్టివ్ గానే కనిపించింది. ఐతే లేటెస్ట్ గా అయేషా హౌస్ నుంచి బయటకు వచ్చేస్తుంది అన్న వార్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అదేంటి ఈ వారం నామినేషన్స్ లో కూడా ఆమె లేదు కదా అలాంటిది ఆమె ఎందుకు



హౌస్ నుంచి ఎగ్జిట్ అవుతుంది అంటే.. ఏదో హెల్త్ ఇష్యూ వల్ల ఆమె బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చేస్తుందని అంటున్నారు.బిగ్ బాస్ సీజన్ 9 తెలుగులోనే కాదు బిగ్ బాస్ సీజన్ 6 తమిళ్ లో అయేషా 9 వారాల పాటు హౌస్ లో ఉంది. హౌస్ లో తన ఆట, మాట తీరుతో అదరగొట్టేసింది. తెలుగు, తమిళ సీరియల్స్ తో పాపులర్ అయిన అయేషా తెలుగు బిగ్ బాస్ సీజన్ 9 లో వైల్డ్ కార్డ్ గా వచ్చి ఇంప్రెస్ చేస్తుంది. వచ్చీరాగానే తనూజ బాండింగ్ గురించి ఆమెను నామినేట్ చేస్తూ ఎటాక్ చేసింది. ఇక ఈ వారం రీతు చౌదరిని నామినేట్ చేసి తన పాయింట్స్ ని చెప్పింది. హెల్త్ ఇష్యూ వల్ల హౌస్ నుంచి బయటకు. ఐతే అయేషా బిగ్ బాస్ సీజన్ 9 నుంచి హెల్త్ ప్రాబ్లెం వల్ల బయటకు వచ్చేస్తుందని అంటున్నారు. ఐతే ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందో త్వరలో తెలుస్తుంది. అయేషా ఈసారి సీజన్ 9లో చివరి దాకా ఉంటానని హోస్ట్ నాగార్జున దగ్గర చెప్పి వచ్చింది. అలాంటి ఆమె హౌస్ నుంచి హెల్త్ ఇష్యూ వల్ల ఎగ్జిట్ అవ్వడం కచ్చితంగా అందరికీ షాక్ ఇస్తుందని చెప్పొచ్చు. బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 లో కంటెస్టెంట్ గా ఉన్న అయేషా ఒకవేళ హౌస్ నుంచి హెల్త్ చెకప్ కోసం బయటకు వచ్చేస్తే తిరిగి మళ్లీ హౌస్ లోకి వెళ్తుందా లేదా పూర్తిగా ఈ సీజన్ కి గుడ్ బై చెప్పేస్తుందా అన్నది కూడా తెలియాల్సి ఉంది.

## మెగాస్టార్ ని 'మై బాస్' అంటూ హీటెక్కించిన వెంకీ!

మెగాస్టార్ చిరంజీవి-విక్టరీ వెంకటేష్ ఒకే ఫ్రేమ్ లో కనిపించడానికి రెడీ అయిన సంగతి తెలిసిందే. 'మన శంకర వరప్రసాద్ గారు' అంటూ చిరంజీవి హీరోగా నటిస్తోన్న చిత్రం ఇద్దర్నీ తొలిసారి కలుపుతుంది. ఐదు దాబ్దాల ప్రయా ణంలో చిరంజీవి-వెంకటేష్ ఎన్నో సినిమాలు వేర్వేరుగా చేసారు. కానీ ఏనాడు కలిసి పని చేయలేదు. ఎవరికి వారుగా చిత్ర పరిశ్రమలో కొనసాగి తమకంటూ ఓ ఇమేజ్ ను క్రియేట్ చేసుకుని ప్రయాణాలు మందుకు సాగించారు. తాజాగా మారిన ట్రెండ్ లో సీనియర్లు సైతం మేము కూడా అంటూ కలిసి ప్రయాణం చేయడం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో 'మన శంకర వరప్రసాద్' లో విక్టరీ కీలక భాగస్వామిగా మారారు. సినిమాలో వెంకీ ఓ కీలక పాత్ర పోషిస్తు న్నారు. ఇందులో చిరంజీవి-వెంకీ మధ్య బోలెడన్ని కాంబినేషన్ సన్నివేశాలు ఉండబోతున్నాయి. అనీల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం కాబట్టి చిరు-వెంకీ మధ్య కామెడీ ట్రాక్ ఏ రేంజ్లో ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. ఇద్దరు కామెడీ టైమింగ్ ఉన్న నటులు. ప్రత్యేకించి వెంకీ కామెడీకి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఉంది. ఆయనకు చిరు కూడా తోడవుతున్న నేపథ్యంలో ఆ కామెడీ పీక్స్ లో ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. తాజాగా వెంకీ సెట్స్ కు వెళ్తోన్న నేపథ్యంలో చిత్ర బృందం వెంకీని గ్రాండ్ గా ఆన్ సెట్స్ కు ఆహ్వానించారు. తాజాగా వెంకీ ఎంట్రీకి సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. అందులో చిరంజీవి 'వెల్కమ్ వెంకీ మై బ్రదర్ అంటూ ఎంతో ఆప్యాయంగా పలకరించగా ఆయన ప్రేమను చూసిన వెంకీ ఫిదా అయ్యారు. 'చిరు సార్..మై బాస్' అంటూ అంతే ప్రేమాభిమానాన్ని వెంకీ చాటుకున్నారు. అదే వీడియోలో చిరంజీవి-వెంకీకి సంబం ధించిన పాత సినిమా సన్నివేశాలు మిక్స్ చేసారు. వాటిలో ఇద్దరి ఎలివేషన్ అభిమానుల్ని ఆకట్టుకుంటుంది. సీని యర్ హీరోలిద్దర్ని అభిమానులు ఇలా చూసుకుని మురిసిపోతున్నారు.





## అందుకే ఆ క్యారెక్టర్ ను అలా డిజైన్ చేశా

కొన్ని సినిమాలు హిట్టైనా, వాటిలో ఉండే పాత్రలు, డైరెక్టర్ ఆ పాత్రల్ని డిజైన్ చేసిన తీరుకి ఆడియన్స్ నుంచి మిక్స్ రెస్పాన్సే వస్తుంది. అయితే డైరెక్టర్ ఒక క్యారెక్టర్ ను డిజైన్ చేసేటప్పుడు ఎంతో ముందుచూపుతో ఆలోచిస్తారు. సినిమా రిలీజ్ తర్వాత ఆ క్యారెక్టర్ వల్ల సినిమాకు ఎలాంటి నష్టం జరగకూడదని అనుకునే ఏ డైరెక్టర్ అయినా క్యారెక్టర్లను రాసుకుంటారు. తాను కూడా అదే చేశానంటున్నారు డ్యూడ్ డైరెక్టర్ కీర్తీశ్వరన్. ంశ్రీబనీ ఖీవజీట - ఫ్లాప్స్‌తో హ్యాట్రిక్.. పాపం జాన్వీ ఇప్పుడేం చేస్తోంది? వరుసగా మూడు సార్లు రూ.100 కోట్ల మార్క్ గత వారం దీపావళి సందర్భంగా నాలుగు సినిమాలు రిలీజైతే అందులో డ్యూడ్ మూవీ విన్నర్ గా నిలిచింది. లవ్ టుడే, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమాలతో తెలుగులో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన డ్యూడ్ లో ప్రేమలు బ్యూటీ మమిత బైజు హీరోయిన్ గా నటించారు. ఈ సినిమా రూ.100 కోట్ల కలెక్షన్లను దాటింది. ఈ మూవీతో ప్రదీప్ వరుసగా మూడు సార్లు రూ.100 కోట్ల మార్క్ ను అందుకున్నట్టు అయింది. ం మమిత పాత్రను విబేధిస్తున్న ఆడియన్స్ రీసెంట్ గా ఓ సందర్భంలో డైరెక్టర్ కీర్తీశ్వరన్ మాట్లాడుతూ డ్యూడ్ మూవీలో మమిత చేసిన క్యారెక్టర్ గురించి మాట్లాడారు. మూవీలో మమిత కుంధన అనే పాత్రలో కనిపించగా, ఆ క్యారెక్టర్ ను ఆడియన్స్ విబేధిస్తున్నారనేది నిజమేనని చెప్పారు. అయితే తాను ఆ క్యారెక్టర్ ను ఎందుకలా డిజైన్ చేయాల్సి వచ్చిందో కూడా డైరెక్టర్ క్లారిటీ ఇచ్చారు. ఐడియల్ గర్ల్ గా చూపించాలనుకోలేదు డ్యూడ్ లో తాను మమిత క్యారెక్టర్ ను రాస్తున్నప్పుడు తాను ఆమెను ఒక ఆదర్శవంతమైన అమ్మాయిగా చూపించాలనుకోలేదని, అలా అని ఆమెను నెగిటివ్ యాంగిల్ లో చూపించాలని కూడా అనుకోలేదని, బయట ప్రపంచంలో మనం రెగ్యులర్ గా కలిసే అమ్మాయిల లాగానే చూపించాలనుకున్నానని, అలా కాకుండా మమితను ఓ ఐడియల్ గర్ల్ గా చూపిస్తే రియలిస్టిక్ గా అనిపించదనే కారణంతోనే, ఆ క్యారెక్టర్ ను చాలా సహజంగా ఉండేలా.. కొంచెం స్వీట్ గా, కేరింగ్ గా, సానుభూతితో ఉంటూనే కొంచెం డేంజరస్ గా ఉండేలా డిజైన్ చేసినట్టు చెప్పారు. సినిమాలో మిగిలిన పాత్రలు ఎలా ఉన్నా హీరో హీరోయిన్ల క్యారెక్టర్లు రియలిస్టిక్ గా ఉండటం ముఖ్యమని భావించే తాను మమిత క్యారెక్టర్ ను అలా డిజైన్ చేశానని కీర్తీశ్వరన్ చెప్పారు. ఆయన మాటలు విన్నాక అందరూ అతని ముందుచూపుని మెచ్చుకుంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమాలో శరత్ కుమార్ కీలక పాత్రలో నటించిన సంగతి తెలిసిందే.




EDITOR , PUBLISHER, & OWNER : K.SRINIVASULU, PRINTED UTTEJITHA PRINTERS, 46 801/U2, BUDHAWARAPETA, KURNOOL- 518 002. A.P.
PUBLISHED FROM H.NO. 91/4-31-3-1B BALAJI NAGAR, KURNOOL. E-MAIL : VOICEKANDANAVOLU@GMAIL.COM, 518006, A.P. REG : APTEL/RNI/2019/77460